## శ్రీసీతారాముల కళ్యాణోత్సవానికి మంత్రికి ఆహ్వానం



మంత్రికి చిత్రపటాన్ని అందజేస్తున్న సభాపతిశర్మ

**హత్నూర, మార్చి 29, ప్రభాతవార్త:** హత్నూర మండలం మాధారం గ్రామ పరిధిలోని దత్తచల క్షేత్రంలో వచ్చేనెల 17న, జరిగే శ్రీసీతారాముల కళ్యాణోత్సవానికి రావాలని క్షేత్రాధిపతి సభాపతిశర్మ శుక్రవారం ఆరోగ్య శాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి దామోదర్ రాజనర్సింహను సంగారెడ్డిలోని ఆయన నివా సంలో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రికి దత్తాత్రేయ స్వామి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని సభాపతిశర్మ అందజేశారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట



వార్త

## వర్గల్‌లో పోలీసుల ఫ్లాగ్‌మార్చ్

**వర్గల్, మార్చి 29 (ప్రభాతవార్త):** త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా గజ్వేల్ ఏసిపి పురుషోత్తంరెడ్డి ఆధ్వర్యంలో గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్‌రెడ్డి, గౌరారం ఎస్ఐ శివకుమార్‌లు పోలీసు సిబ్బందితో కలిసి వర్గల్‌లో శుక్రవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.



### నేడు చాకరిమెట్ల దేవస్థానం హుండీ లెక్కింపు

**శివ్వంపేట, మార్చి 29 (ప్రభాతవార్త):** ఉమ్మడి మెదక్ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని చాకరిమెట్ల శ్రీసహకార ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఈ నెల 30న ఉదయం 11గంటలకు హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఫౌండర్ చైర్మన్ భాస్కరాయని ఆంజనేయశర్మ, కార్య నిర్వాహణ అధికారి సార శ్రీనివాస్‌లు శుక్రవారం ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ నిబంధనల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు స్పష్టం చేశారు. ఇది వరకు అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు మీడియాకు సమాచారం అందించినట్లు ఆంజనేయశర్మ, సార శ్రీనివాస్‌లు తెలిపారు.

### బహుజన మహనీయుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలి

-జాగృతి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు యోహాన్



మంత్రి దామోదర రాజ నర్సింహాకు ఆయన చిత్రపటాన్ని అందజేస్తున్న యోహాన్

**కొల్చారం, మార్చి 29 ప్రభాతవార్త:** బహుజన మహనీయుల జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించాలని బహుజన జాగృతి సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జి.యోహాన్ కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 5న దళిత జాతి ముద్దుబిడ్డ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి, 11న బహుజన బాంధవుడు మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి, 14న బడుగు బలహీనవర్గాల దేవుడు అంబేద్కర్ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించాలని బహుజనుల పెద్దన్న, రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహాని మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీలను ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర స్థాయిలో, జిల్లాల స్థాయిలో ఏర్పాటు చేయాలని బహుజన జాగృతి సమితి సంఘం తరపున వ్యవస్థాపక అధ్యక్షులు జి.యోహాన్ కోరారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే



ముక్తాపూర్ చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకలు జరుపుకుంటున్న దృశ్యం

**నాగల్‌గిద్ద, మార్చి 29, ప్రభాతవార్త:** మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో శుక్రవారం గుడ్ ఫ్రైడే పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లోని ప్రజలు నూతన వస్త్రాలు ధరించి చర్చిలకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు, భజనలు చేశారు. గుడ్ ఫ్రైడేను పుష్కరించుకుని గ్రామాల్లో పండగ వాతావరణం కానవచ్చింది.

**జహీరాబాద్ మండలంలో...**



గుడ్ ఫ్రైడే వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**జహీరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** జహీరాబాద్ పట్టణంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం గుడ్‌ఫ్రైడే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. నూతన వస్త్రాలు ధరించి గ్రామాల్లోని చర్చిలకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పట్టణంలోని చర్చికి ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే హ్యాపీ గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ జీసస్ మహాత్యాగానికి గుర్తు గుడ్ ఫ్రైడే అని గుర్తు చేశారు. మానవాళి పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమ, సహనం జీసస్ జీవితం మానవాళికి సందేశం ఇచ్చారన్నారు. కార్యక్రమంలో టీఎస్ జాన్ వెస్లీ, క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే

**నర్సాపూర్, మార్చి 29, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని శుక్రవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి త్వరలో తన వర్గీయులతో కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నట్లు విశ్వసనీయ సమాచారం. కాంగ్రెస్ పార్టీలో చేరేందుకే మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలినట్లు నియోజకవర్గంలో పలువురు చర్చించుకుంటున్నారు. అదే విధంగా పలు అంశాలపై చర్చించినట్లు తెలిసింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన వారిలో మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, నర్సాపూర్ నియోకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, మాజీ ఫుడ్ కమిషన్ చైర్మన్ లక్షన్‌రెడ్డి, నాయకులు, శేషపాయిరెడ్డి, రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తదితరులు

# మోసపూరిత హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్

**హామీలు అమలు చేయకుంటే ఎన్నికల్లో ఆ పార్టీకి కర్రుకాల్చి వాత పెట్టాలి.. మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ మోసపూరిత హామీలు ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత మొండి చెయ్యి చూపించిని.. ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే పార్లమెంటు ఎన్నికల్లో ఆ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పార్టీ శ్రేణులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని కొండా మల్లయ్య గార్డెన్‌లో శుక్రవారం ఏర్పాటుచేసిన సిద్దిపేట నియోజకవర్గ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఒక్క హామీనీ అమలు చేయని కాంగ్రెస్ పార్టీకి పార్లమెంటు ఎన్నికల్లో ఓటు అడిగే కనీస నైతిక హక్కు లేదన్నారు. రైతులకు రూ. 2 లక్షల రుణ మాఫీ, రూ.15 వేల రైతుబంధు, వరికి రూ.500 బోనస్ ఇస్తానని హామీ ఇచ్చి మోసం చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రూ. 2 వేల పెన్షను రూ.4 వేల ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేస్తున్నారని తెలిపారు. మహిళలకు సైతం తీరని అన్యాయం చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలవాల్సిన వారు పార్టీ మారుతున్నారని అలాంటివారిని భవిష్యత్‌లో కాళ్లు మొక్కినా పార్టీలోకి తీసుకోమన్నారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచేవారే నిజమైన కార్యకర్తలు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కరువు వచ్చిందన్నారు. తల్లిలాంటి బిఆర్ఎస్ పార్టీకి అండగా నిలవాలన్నారు. ఝూటా మాటలు చెప్పే కాంగ్రెస్, బిజెపి నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. బిజెపిప్రభుత్వం ప్రతిపక్ష పార్టీల నాయకులపైన కేసులు బనాయించి జైలుపాలు చేస్తున్నారు. బిజెపి దేవుని పేరు చెప్పి ఓట్ల రాజకీయం చేస్తుందన్నారు. ఆరు నూరైనా..నూరు ఆరైనా మెదక్ పార్లమెంటు స్థానంలో గెలిచేది బిఆర్ఎస్ పార్టీయే అన్నారు. మెదక్ పార్లమెంటు బిఆర్ఎస్ అభ్యర్థి, మాజీ కలెక్టర్ వెంకట్రామిరెడ్డి, పార్టీ నాయకులు రాధాకృష్ణశర్మ, మారెడ్డి రవీందర్‌రెడ్డి, చిన్నా తదితరులు మాట్లాడారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు రోజాశర్మ, మంజుల రాజనర్సు, కొండం సంపత్‌రెడ్డి, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న హరీష్‌రావు

# గ్రామాల్లో విచ్చల విడిగా మద్యం అమ్మకాలు

**పట్టించుకోని అధికారులు**

**బెజ్జంకి, మార్చి 29, ప్రభాతవార్త :** గ్రామాల్లో మద్యం అమ్మకాలు జోరుగా సాగుతూ మూడుపువ్వులు ఆరుకాయలు అన్న చందంగా బెల్టు షాపు నిర్వాహకులకు కాసులవర్షం కురిపిస్తున్నాయి. గ్రామాలన్నీ మత్తుబారిన పడి చిత్తవుతున్నా నియంత్రించాల్సిన అధికార యంత్రాంగం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారిస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**గ్రామాల్లో మైనర్లకు మద్యం అమ్మకాలు**

మండలంలోని గ్రామాలలో బెల్టుషాపు లేని ఊరు లేదంటే అతిశయోక్తి కాదు..ఒక్కొక్క గ్రామంలో మూడు నుంచి 5 వరకు బెల్టుషాపులు ఉన్నాయంటే బెల్టుషాపుల అక్రమ దందా ఏ విధంగా నడుస్తుందో అర్థం చేసుకోవచ్చు. వైన్ షాప్‌లో మైనర్లకు మద్యం అమ్మడం నిషేదంతో వారికి బెల్టుషాపులు ఒక అవకాశంగా మారాయి. అర్థ రాత్రి కూడా ఎప్పుడు అంటే అప్పుడు బెల్టుషాపుల్లో మద్యం దొరకడం వలన చిన్న పెద్ద అనే తేడా లేకుండా ఎంతో మంది యువకులు మద్యానికి బానిసలవుతున్నారు.

**అదనంగా రూ.20 నుంచి రూ.40 వసూలు**

మండలంలోని బెల్టు దుకాణాల యజమానులు ఇష్టం వచ్చిన ధరలకు మద్యాన్ని విక్రయించినా ఎవరూ పట్టించుకోవడంలేదు. బీరు సీసాపై రూ.20 నుంచి రూ. 40 అదనంగా వసూలు చేస్తున్నా మద్యం ప్రియులు మాత్రం బెల్టుషాపుల వద్ద బారులు తీరడం మానడం లేదు.

**కొరవడిన అధికారుల పర్యవేక్షణ**

పల్లెల్లో విస్తృతంగా పెరిగిన బెల్టుషాపులు మీద నిఘా పెట్టి వాటిని కట్టడి చేయాల్సిన పోలీసు, ఎక్సైజ్ శాఖ అధికారులు అటు వైపు కన్నెత్తి చూసిన పాపానపోవడం లేదు. మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో మంచి నీరు దొరుకుతుందో లేదో తెలియదు కానీ మద్యం మాత్రం దొరుకుతుందని చెప్పక తప్పదు. త్వరలో జరిగే పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా రాష్ట్ర మంతా ఎన్నికల కోడ్ ఉన్నా అవేమి పట్టనట్లు వ్యవహరిస్తున్న బెల్టుషాపుల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



బెల్టుషాపులో అక్రమంగా నిల్వ చేసిన మద్యం

# బిఆర్ఎస్‌కు విఆర్ఎస్... మునిగిపోయే నావ:రఘునందన్‌రావు

**పాపన్నపేట, మార్చి 29, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీకి విఆర్ఎస్ తప్పదని, మునిగిపోయే నావలో ప్రయాణించేందుకు ఎవరు సాహసిస్తారని మెదక్ భారతీయ జనతా పార్టీ ఎంపి అభ్యర్థి, ప్రముఖ న్యాయవాది రఘునందర్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన పాపన్నపేటలో మంజీర ఫంక్షన్ హాల్‌లో మండల పార్టీ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రఘునందన్‌రావు బిఆర్ఎస్ పార్టీపై విరుచుకుపడ్డారు. మెదక్ ఎంపి స్థానం నుంచి బిఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న వెంకట్ రాంరెడ్డి జిల్లా కలెక్టర్‌గా పనిచేసే తరుణంలోనే ప్రజల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని, ప్రజావాణిలో ప్రజల నుంచి ధరఖాస్తులు స్వీకరించలేదని, అలాంటి వ్యక్తి ఎంపిగా గెలిపిస్తే పేద విద్యార్థుల కొరకు 100 కోట్లు కేటాయిస్తానడాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాజకీయాల్లో ధన బలం ఉన్న వారు గెలవాలనుకుంటే ఆదాని, అంబానిలు ప్రధాన మంత్రి అయ్యేవారిని పేర్కొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు, బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్‌రాంరెడ్డిలు ఏ నాడూ ప్రజా సమస్యలపై పాపన్నపేట మండలానికి వచ్చింది లేదన్నారు. ప్రజలు భారతీయ జనతా పార్టీని మూడో సారి కేంద్రంలో అధికారం అప్పగించేందుకు సిద్దంగా ఉన్నారని పేర్కొన్నారు. మూడవమారు నరేంద్ర మోది ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిగా పని చేయాలని సూచించారు. ప్రజా క్షేత్రంలో బిజెపికి ఎలా ఓట్లు రాబట్టాలో కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, అసెంబ్లి ఇంచార్జి పంజా విజయ్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షులు బికొండ రాములు, నాయకులు సత్యం, సంతోష్‌చారి, నరేష్, సుంకరి కిష్టయ్య, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రఘునందన్‌రావురావు

# కొనసాగుతున్న తునికి శ్రీనల్ల పోచమ్మ జాతర

**రెండో రోజూ ఘనంగా సాగిన 'బోనాలు, అగ్నిగుండాలు తొక్కుడు'.. భక్తులతో కోలాహలంగా మారిన ఆలయం**

**కౌడిపల్లి, మార్చి 29, ప్రభాతవార్త:** తునికి శ్రీనల్ల పోచమ్మ ఆలయం వద్ద జాతర ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం ఉత్సవాల్లో భాగంగా రెండోరోజున బోనాలు, అగ్ని గుండాలు తొక్కుడు కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు గ్రామంలోని మహిళలు బోనాలను డప్పుచప్పుళ్ల మధ్య ఊరేగింపుగా తీసుకొచ్చి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ తాళ్ల శ్రీనివాస్‌రెడ్డి, ఈఓ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పూజారి శివప్ప అమ్మవారి ఎదుట ఏర్పాటుచేసిన అగ్ని గుండంలో వేద మంత్రాలతో విశేష పూజలు చేసిన అనంతరం భక్తులు, శివసత్తులు పూనకాలతో, మరి కొంత మంది బోనాలతో అగ్నిగుండాలను తొక్కుకుంటూ వెళ్లి అమ్మవారిని దర్శించుకుని నైవేద్యం సమర్పించారు. ఉత్సవాలను తిలకించడానికి జిల్లా నలుమూలల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున భక్తులు తరలివచ్చారు. అమ్మవారికి భక్తులు జంతు బలి ఇచ్చి మొక్కులను తీర్చుకున్నారు. కాగా జాతర పరిసర ప్రాంతంలో ఈఓ పర్యవేక్షణలో తాగునీటి సమస్య రాకుండా కమిటీ సభ్యులు చర్యలు తీసుకున్నారు. భక్తులు ఏర్పాటు చేసుకున్న గుడారాల ప్రాంతాలను ఎస్సై రంజిత్‌కుమార్, ఎఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీలు గస్తీ నిర్వహించారు. వేసవి దృష్ట్యా భక్తులకు ఎండవేడిమి నుంచి రక్షించుకోవడానికి ఈఓ మోహన్‌రెడ్డి చల్లటి పందిళ్లు వేయించారు. అలాగే ఆరోగ్య వైద్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుచేసి, భక్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దేవాలయాల సిబ్బంది వెంకట్‌రెడ్డి, సూర్య శ్రీనివాస్‌గౌడ్, మల్లికార్జున్‌రెడ్డి, మాజీ చైర్మన్లు చల్ల మల్లేశం, తాళ్ల గోపాల్‌రెడ్డి, బండ సాయాగౌడ్, ఉత్సవ పాలకవర్గ సభ్యులు తాళ్ల శ్రీకాంత్‌రెడ్డి, వడ్ల ప్రభాకర్ చారీ, తాళ్ల నారాయణరెడ్డి, అంబూరి సునీత, రమావత్ మహేందర్, తలారి భిక్షపతి, చల్ల పర్వతాలు యాదవ్, కలాలి లక్ష్మీనారాయణగౌడ్, హన్మోల్ల రాములు, మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్, శేఖర్, తునికి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



అగ్నిగుండాలను తొక్కుతు వెళ్లి అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు



వెన్న రాజును సత్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వెన్న రాజు

**హుస్నాబాద్, మార్చి 30, ప్రభాతవార్త :** జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా హుస్నాబాద్ మండలంలో మాలపల్లి గ్రామానికి చెందిన వెన్న రాజు శుక్రవారం నియమితులయ్యారు. వెన్న రాజు గతంలో సంఘం జిల్లా అధ్యక్షునిగా అనేక కార్యక్రమాలు నిర్వహించి జాతీయ,రాష్ట్ర నాయకత్వంలో మంచి పేరుతెచ్చుకున్నారు.వారి సేవలను గుర్తించిన సంఘం జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్ రాజును రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించి హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో నియామక పత్రాన్ని అందజేశారు.తన నియామకానికి సహకరించిన సంఘం నాయకులు రాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రానున్న రోజుల్లో సంఘం బలోపేతానికి తన వంతు పాత్ర పోషిస్తూ వారు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు.

**వెన్న రాజును సత్కరించిన కాంగ్రెస్ నాయకులు....**

జాతీయ మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన వెన్న రాజును శుక్రవారం హుస్నాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు బంక చందుతో పాటు కాంగ్రెస్ నాయకులు శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.శుభాకాంక్షలు తెలిపిన వారిలో కాంగ్రెస్ నాయకులు సంపత్, బిఖ్యానాయక్, శ్రీనివాస్, రాజునాయక్, శ్రీనివాస్, యాదగిరి, రాజు, గడిపె శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

### నేడు బిజెపి అభ్యర్థి రఘునందన్‌రావు రాక

**కొల్చారం, మార్చి 29 ప్రభాతవార్త:** బీజేపీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావు ఈనెల 30వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు పోతంశెట్టిపల్లి చౌరస్తాలోని హనుమమ్మ గార్డెన్స్‌లో నిర్వహించే ప్రత్యేక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరవుతారని మండల బీజేపీ అధ్యక్షులు పాతూరి దయాకర్‌గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని బీజేపీ బూత్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, శక్తి కేంద్రం ఇంచార్జిలు, ముఖ్య కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు.నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

### ఈతను పాఠ్యంశంగా చేర్చాలి

**చిన్నశంకరంపేట, మార్చి 29,ప్రభాతవార్త:** ఈతను పాఠ్యంశంగా చేర్చాలని సామాజీకవేత్త పడాల రాఘవులు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం చిన్నశంకరంపేటలో ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి పిల్లలకు ఈతవల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేయాలన్నారు. ఈతను పుస్తకాల్లో పాఠ్యంశంగా చేర్చిస్తే విద్యార్థులకు మేలు జరుగుతుందన్నారు. ఈత రాకపోవడంతో సరదాగా చెరువు,వాగుల వద్దకు వెళ్లి ఎంతో మంది యువకులు,విద్యార్థులు మృత్యువాత పడ్డారన్నారు.ముఖ్యమంత్రి, విద్యా కమిషనర్ సంబంధిత అధికారులు చోరవ తిసుకొని ఈతను పాఠ్యంశంగా చేర్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

## రాంగ్ రూటు వద్దు.. రోడ్డు నిబంధనలే ముద్దు : ఎస్ఐ

**అల్లాదుర్గం, మార్చి 29, ప్రభాతవార్త:** వాహన చోదకులు రోడ్డు నిబంధనలకు అనుగుణంగా వాహనాలను తోలాలని, నిబంధనలు అతిక్రమిస్తూ రాంగ్ రూట్‌లో వాహనాలు తోలిచే కేసు తప్పవని ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి హెచ్చరించారు. అల్లాదుర్గం పోలీసు ఠాణా పరిధిలోని గడి పెద్దాపూర్ నుంచి కాయితంపల్లి శివారు జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ నిర్వహించారు. ప్రజలు గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకోవాలని, కుటుంబ సభ్యులు తమ రాక కోసం ఎదురు చూస్తూ ఉంటారన్న నిజాన్ని వాహన చోదకులు మరిచిపోవద్దన్నారు. మెదక్ జిల్లా ఎస్పి బాలస్వామి ఆదేశాల మేరకు వాహనాలను తనిఖీ చేస్తున్నామన్నారు. రోడ్డు నిబంధనలు అతిక్రమిస్తూ, వేగంగా, మద్యం మత్తులో వాహనాలను తోలడం మూలంగానే ప్రమాదాలు చోటు చేసుకుంటాయని గుర్తు చేశారు. ద్విచక్ర వాహన దారులు హెల్మెట్‌ను, కారును తోలే వారు సీటు బెల్టును విదిగా ధరించాలని సూచించారు. ఫోన్‌లో మాట్లాడుతూ వాహనాలు నడపరాదని, ఫోన్ కాల్ వస్తే రోడ్డు పక్కలో వాహనాన్ని ఆపుకుని ఫోన్‌లో మాట్లాడాలని, రోడ్డు పక్కలో ఆపి ఫోన్‌లో మాట్లాడితే కొన్ని నిమిషాలే అవుతుందని, నిర్లక్ష్యంగా వాహనాన్ని తోలుతూ ఫోన్‌లో మాట్లాడితే నూరేళ్ల నిండు ప్రాణం క్షణాల్లో గాల్లోకలిసిపోతుందని, ఎదురుగా వచ్చే ప్రాణాలకు సైతం ప్రమాదాం ఏర్పడే అవకాశాలు ఉంటారని పేర్కొన్నారు. వాహన ధృవపత్రాలు లేనిదే రోడ్డుపైకి వాహనాలతో రావద్దని ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డి హెచ్చరించారు.

## ఎలక్ట్రిక్ స్కూటీ దగ్ధం

**కొల్చారం, మార్చి 29 ప్రభాతవార్త:** ఎలక్ట్రిక్ స్కూటీ దగ్ధమైన సంఘటన శుక్రవారం మండల పరిధిలోని దుంపలకుంట చౌరస్తాలో చోటు చేసుకుంది. కౌడిపల్లి మండల పరిధిలోని పల్లెగడ్డ తండాకు చెందిన లంబాడి రామ్‌చరణ్ నాయక్ ఎలక్ట్రిక్ స్కూటీని వాడుతున్నారు. రోజు మాదిరిగానే తన మొబైల్ షాప్‌కు ఎలక్ట్రిక్ స్కూటీపై వెళ్లిన రామ్‌చరణ్ నాయక్ తన ఎలక్ట్రిక్ స్కూటీని బయట పార్క్ చేశారు. ఉన్నట్టుండి ఒక్కసారి మంటలు చెలరేగి ఎలక్ట్రిక్ స్కూటీ పూర్తిగా దగ్ధమైంది.



దగ్ధమవుతున్న ఎలక్ట్రిక్ స్కూటీ

## జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

-ఇన్‌స్పెక్టర్‌లకు ఆహ్వానపత్రిక అందజేత



అత్తాపూర్ ఇన్‌స్పెక్టర్ వెంకట్ రామిరెడ్డికి ఆహ్వానం అందజేస్తున్న కమిటీ సభ్యులు

**అత్తాపూర్ మార్చి29,ప్రభాతవార్త :** బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాజేంద్రనగర్ సర్కిల్ మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.శుక్రవారం రాజేంద్రనగర్ పరిధిలోని మూడు పోలీస్ స్టేషన్‌ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌లను కమిటీ సభ్యులు కలిశారు. ఈ సందర్బంగా రాజేంద్రనగర్ ఇన్‌స్పెక్టర్ నాగేంద్ర బాబు, మైలర్‌దేవ్‌పల్లి ఇన్స్‌స్పెక్టర్ మధు,అత్తాపూర్ ఇన్స్‌స్పెక్టర్ వెంకట్ రామిరెడ్డిలకు ఏప్రిల్ 5న అరంఘర్ చౌరస్తాలో నిర్వహించే బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలకు రావాలని ఆహ్వానపత్రిక అందజేశారు.అదేవిధంగా జయంతి కార్యక్రమం కోసం పోలీసుల పర్మిషన్ ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు.ఇన్స్‌స్పెక్టర్‌లను కలిసినవారిలో అధ్యక్షుడు పచ్చ నర్సింగ్ రావు,ప్రధాన కార్యదర్శి ఎడ్లకాడి సూర్యం,కోశాధికారి రగడంపల్లి శ్రావణ్,పోయిల జీవన్ దాస్,జంగయ్య, సంజీవ ,బర్ల సుమన్,గోల్కోండ ఉపేందర్,ఎడ్లకాడి చంద్రశేఖర్, గౌతమ్,పోయిల వికాస్,తదితరులు ఉన్నారు.

### చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డికి అభినందనల వెలువ


రంజిత్‌రెడ్డిని సన్మానిస్తున్న తూము వినయ్ కుమార్

**కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 29, ప్రభాతవార్త :** చేవెళ్ల ఎంపీగా కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న రంజిత్‌రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని వారి నివాసంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ వర్కింగ్ చైర్మన్ తూము వినయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్బంగా తూము వినయ్ కుమార్ మాట్లాడుతూ చేవెళ్ల నుంచి ఎంపీగా పోటీ చేస్తున్న రంజిత్‌రెడ్డిని ఎంపీగా ప్రజలు ఏ విధంగానైతే గతంలో గెలిపించారో అదే విధంగా ఈ సారి కూడా అధిక మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బహుమతిగా ఇవ్వాలని చేవెళ్ల ప్రజలందరినీ కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు తెల్ల హరి కృష్ణ, పుప్పాల వివేక్, చేతన్, సందీప్, నిఖిల్, విజయ్, అవినాష్, బాబు టింకు, పవన్, శ్రీకాంత్, సంతు, జయమ్మ, లక్ష్మీ, సోనాలి, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

### రాజ్యసభ సభ్యులు కేకే,మేయర్ గద్వాల విజయలక్ష్మిని కలిసిన కార్పొరేటర్


కేకే, విజయలక్ష్మిలను కలిసి కార్పోరేటర్ వెంకటేష్‌గౌడ్

**కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 29, ప్రభాతవార్త :** సీనియర్ నాయకులు, రాజ్యసభ సభ్యులు అయిన కంచర్ల కేశర వావుని, ఆయన కుమార్తె జీహెచ్‌ఎంసి మేయర్ గద్వాల విజయ లక్ష్మిని, ఖైరతాబాద్ నియోజకవర్గం శాసనసభ్యులు దానం నాగేందర్‌ని శుక్రవారం ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పోశెట్టిగౌడ్, షౌకత్‌అలీ, మున్నా తదితరులు పాల్గొన్నారు.

### ఎస్‌ఎస్‌డి గ్రామర్ హై స్కూల్‌లో ప్రతిబింబ్ థీమ్ డే వేడుకలు

**కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 29, ప్రభాతవార్త** ఆల్విన్‌కాలనీలోని ఎస్‌ఎస్‌డి గ్రామర్ హై స్కూల్‌లో స్కూల్ ఫౌండర్ సురభి రవీందర్ రావు ఆధ్వర్యంలో ప్రతిబింబ్ థీమ్ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తరగతుల వారిగా మూడు రోజుల పాటు ఈ వేడుకలు జరగనున్నాయి. ప్రతి విద్యార్థినిని ప్రోత్సహించి, వారికి సంబంధించిన విషయాలలో అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఇంగ్లీష్ కాన్సెప్ట్, డాన్స్ ప్రోగ్రామ్స్, స్కిట్ ప్రోగ్రామ్స్‌లలో ఆసక్తిగా విద్యార్థులు పాల్గొన్నారు. స్టేజ్ ఫియర్, బాడీ లాంగ్వేజ్, కమ్యూనికేషన్ స్కిల్స్, అదేవిధంగా విద్యార్థుల సబ్జెక్టుల నుండి పలు అంశాలను తీసుకొని, వాటికి స్పీకింగ్ అండ్ డాన్స్‌ను జోడించి వినూత్న ప్రదర్శనలు ఇచ్చారు. ఇందులో భాగంగా వాటర్ సైకిల్, ఫైవ్ ఎలిమెంట్, ఎలక్ట్రో మాగ్నెటిజం, జంక్‌ఫుడ్స్, సేఫ్ సాయిల్, సేవ్ గంగా, మ్యాథ్స్ మ్యాజిక్, ట్రాఫిక్ సిగ్నల్స్, ఫండమెంటల్ రైట్స్, వివిధ రకాల వృత్తులు, సోలార్ సిస్టం, పార్ట్స్ ఆఫ్ స్పీచ్, సేవ్ బర్డ్స్ వంటి వాటి గురించి ఇచ్చిన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఈ వేడుకకు ఉత్సాహంగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఫౌండర్ రవీందర్‌రావుతో సురభి దర్గా వాణి, ప్రిన్సిపల్ సురభి తేజస్విని, ఇంచార్జీలు, స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ వికలాంగులకు ఫిట్‌మెంట్ అమలు అంశాన్ని ప్రభుత్వానికి నివేదిస్తా

-పిఆర్‌సి చైర్మన్ ఎన్.శివశంకర్


పిఆర్‌సి చైర్మన్ ఎన్.శివశంకర్‌కు వినతిపత్రాన్ని అందిస్తున్న దివ్యాంగులు

**చిక్కడపల్లి, మార్చి 29 ప్రభాతవార్త:** రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో వినికిలోపంతో పనిచేస్తున్న ఉద్యోగులకు సంబంధించిన సూచనలను ప్రభుత్వానికి నివేదిస్తానని పిఆర్‌సి చైర్మన్ ఎన్.శివశంకర్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వైకల్యలోపం ఉన్న వారికి రోస్టర్ పాయింట్స్ 1 నుంచి 100, 101 నుంచి 200, 201 నుంచి 300, 301 నుంచి 400 వరకు ప్రమోషన్‌లలో రిజర్వేన్‌లు కల్పిస్తూ ఉత్తర్వులున్నాయని, అమలు చేయాలని కోరుతూ దివ్యాంగ్‌జన్ డీఫ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.శివానందం, ఎన్.శివప్రసాద్ నేతృత్వంలో ప్రతినిధి బృందం విశ్రాంత ఐఎఎస్ అధికారి ఎన్.శివశంకర్‌ను కలిసి వినతిపత్రాన్ని సమర్పించింది. సమస్యలను రెండవ పిఆర్‌సిలో అమలు అయ్యే విధంగా కృషి చేయాలని కోరారు. రీయింబర్స్‌మెంట్‌ను రూ.2500 నుంచి రూ.4వేలు ఇస్తూ డిగ్రీ చదువుల వరకు వర్తింపచేయాలని, ఉద్యోగుల ఆరోగ్యపథకంలో రూ.2లక్షల నుంచి రూ.50లక్షలకు పెంచుతూ పూర్తిగా వీటిని క్యాష్‌లెస్ స్కింద రెఫరెల్ హాస్పిటల్స్‌కే కేటాయిస్తూ ప్రస్తుతం పిఆర్‌సిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. పిఆర్‌సి కమిషన్‌ను కలిసిన వారిలో సొసైటీ ఫర్ ది డీఫ్ జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్, జాతీయ కోకన్వీనర్‌లు వి.భారతి, కె.వెంకటేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

## వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

-బోయ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మీనగ గోపి


ప్రెస్‌క్లబ్‌లో అభివాదం చేస్తున్న సమితి ప్రతినిధులు

**హైదరాబాద్, మార్చి 29,ప్రభాతవార్త:** ఇతర రాష్ట్రాల్లో ఎస్సీ,ఎస్టీలుగా ఉన్న వాల్మీకిబోయలను తెలంగాణలోనూ బిసిలనుంచి ఎస్టీజాబితాలో చేర్చాలని బోయ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మీనగ గోపి డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రొఫెసర్ ప్రభంజన్‌యాదవ్, బిసి సేన రాష్ట్ర అధ్యక్షులు కృష్ణయాదవ్‌లతో కలిసి మాట్లాడారు. ఈసందర్భంగా గోపి మాట్లాడుతూ గద్వాల్, వనపర్తి, మక్తల్, దేవరకద్ర , కొల్లాపూర్ నియోజకవర్గంలో వాల్మీకి బోయలు అత్యధిక సంఖ్యలో ఉన్నారని ఆసామాజిక వర్గానికి కార్పొరేషన్, ఇతర పదవుల్లో అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అలాగే అవకాశం ఉన్నచోట ఎమ్మెల్యే టికెట్లు ఒక ఎమ్మెల్సీ,రాజ్యసభ, ఎంపిలుగా ఇవ్వాలన్నారు. ఎలాంటి కులవృత్తిలేని బోయలకు రామాయణం సాక్షింగా వారిని ఆర్థికంగా ఎదగడానికి బోయ బంధు ప్రకటించి ప్రతి కుటుంబానికి 10లక్షలు కేటాయించాలని అలాగే వాల్మీకి బోయ విద్యార్థుల కోసం ఐటిడిఏ గురుకులం గద్వాల్ జిల్లాలో పెట్టాలని సిఎం రేవంత్‌రెడ్డిని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు జింక రాజేశం, పుట్టఅంజయ్య, కార్యనిర్వాహక కార్యదర్శులు గుజ్జుల యాదయ్య, ప్రధాన కార్యదర్శులు బోగె చందర్‌రావు, తదిరులు పాల్గొన్నారు.

## 1600 మంది గెస్ట్ లెక్చలర్స్‌కు 12 నెలల వేతనాలు చెల్లించాలి


సమావేశంలో మాట్లాడుతున్న డా.కొర్ర ఈశ్వర్‌లాల్

**సైఫాబాద్, మార్చి 29 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 145 ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న 1600 మంది గెస్ట్ లెక్చలర్లకు ఆటో రెన్యువల్‌తో సర్వీస్‌ను కంటిన్యూ చేయాలని, పీరియడ్ విధానాన్ని రద్దు చేసి 12 నెలలకు కన్సాలిడేటెడ్ వేతనం చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర డిగ్రీ గెస్ట్ లెక్చలర్స్ అసోసియేషన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేయడం జరిగిందని అసోసియేషన్ తెలిపింది. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డా.కొర్ర ఈశ్వర్‌లాల్, కో-ఆర్డినేటర్ డా.బుచ్చిపాల్‌రెడ్డి, కోశాధికారి పి.నరేష్ తదితరులు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సందర్బంగా కాంగ్రెస్ తమ డిమాండ్లను అమలు చేస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొందని గుర్తు చేశారు. ఇచ్చిన హామీ ప్రకారం డిగ్రీ గెస్ట్ లెక్చలర్‌కు నెలకు 50 వేల రూపాయల వేతనంతోపాటు 12 నెలలకు కన్సాలిడేట్‌ను అమలు చేయాలని, డిగ్రీ గెస్ట్ ప్యాక ల్టిలను కాంట్రాక్ట్ ఎంప్లాయిస్/పిటిఎల్/ఎంటిఎస్‌లుగా కన్వర్ట్ చేయాలని, ఈహెచ్‌ఎస్ సౌకర్యం కల్పించాలని, అలాగే రిస్కు జరిగితే 10 లక్షల రూపాయలు ప్రమాద బీమా పథకాన్ని అమలు చేయాలని వారు కోరారు. ప్రస్తుతం గెస్ట్ లెక్చ లర్ల పరస్థితి ఘోరంగా ఉందని, కనీస వేతనానికి నోచుకోక వెట్టి చాకిరికి గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమ విషయంలో సిఎం జోక్యం చేసుకుని న్యాయం చేయా లని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు డా.హాఫీజ్‌ఖాజా

## నేడు విద్యుత్‌కు సరాఫరాకు అంతరాయం

**దుండిగల్, మార్చి 29 ప్రభాతవార్త:** క్యాపిటల్ వర్క్‌లో భాగంగా ఆర్‌జీకే సూరారం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం(30-03-2024) విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ సురేందర్‌రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 11కెవి ఆర్‌జికే-2 ఫీడర్ పరిధిలోని రాజీవ్‌గృహకల్ప సముదాయాలు, గ్రీన్‌హిల్స్ కాలనీ, తదితర ప్రాంతాల్లో ఉదయం 7:30గంల నుండి 8:00గంల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. సమస్యను గుర్తించి వినియోగదారులు తమతో సహకరించాల్సిందిగా ఏఈ కోరారు.

## హెబ్రోన్‌చర్చ్‌లో ఘనంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు


సువార్త ర్యాలీలో పాల్గొన్న క్రైస్తవులు

**చిక్కడపల్లి, మార్చి 29 ప్రభాతవార్త:** ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులకు ఎంతో ప్రసి ద్దిగాంచిన హెబ్రోన్‌చర్చ్‌లో గుడ్‌ఫ్రైడే సందర్భంగా పెద్దఎత్తున ఆధ్యాత్మిక కార్యక్రమాలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హెబ్రోన్ సొసైటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జెసెఫ్ కురియన్, ఆర్.వీరాచారి ఆధ్వర్యంలో వందలాది మంది క్రైస్తవులు నిర్వహించిన సువార్త ర్యాలీ గాంధీనగర్, వైజంక్షన్, జవహర్‌నగర్, ఆర్టీసిక్రాస్‌రోడ్స్ తదితర ప్రాంతాల మీదుగా సాగింది. ఈ సందర్భంగా జెసెఫ్ కురియన్, వీరాచారి మాట్లాడుతూ యేసుక్రీస్తు త్యాగాన్ని, ధైర్యాన్ని గుర్తు చేసుకున్నారు. శాంతి, కరుణ సందేశాలతో పాటు క్రీస్తు నేర్పిన సేవ, దయ, సోదరభావం ఇప్పటికీ, ఎప్పటికీ మానవాళికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. క్రీస్తు త్యాగాల జ్ఞాపకంగా 'గుడ్‌ఫ్రైడే' వేడుకలను క్రైస్తవులందరు జరుపుకున్నారన్నారు. అనంతరం సువార్త ర్యాలీ తదితర ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్న వారందరిని భోజన సదుపాయాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా కృషిచేసిన చిక్కడపల్లి, ముషీరాబాద్ పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు.

## నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

**నార్సింగి, మార్చి 29 ప్రభాతవార్త :** విద్యుత్ లైన్ల మధ్య మరమ్మత్తుల కారణంగా నేడు ఈ క్రింది ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, ఇందుకు వినియోగదారులంతా సహకరించాలని అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 11.కేవీ వివేకానంద ఫీడర్ పరిధిలో ఉదయం 6.గంటల నుంచి 6:30.గంటల వరకు, 11.కే.వీ.నార్సింగి ఫీడర్ పరిధిలోని నార్సింగి గ్రామం, సజ్జనార్‌సింగ్ లేఔట్, క్యాబా మసీదు కాలనీ, నార్సింగి హైట్స్, సివిఆర్ హోటల్, నార్సింగి పోలీసు స్టేషన్, ఓం కన్వెన్షన్, బాలాజీ నగర్, రుక్మీద్దీన్ కాలనీలలో కరెంటు ఉండదు. అలాగే 11.కేవీ మిలిటరీ 1.ఫీడర్ పరిధిలో ఉదయం 7.నుంచి 7:30.గంటల వరకు ఓస్మార్డ్ వెసెల్లా, తారామతి బారాదారి, వన్‌మోర్ నగర్, నెక్‌నాంపూర్, ఫ్లోటిల్లా అపార్టుమెంట్స్, ఇవివి కాలనీ, ఫేయిర్ ఫీల్డ్స్ కాలనీ, మార్వా టౌన్‌షిప్, ఖాస్వా ఎన్‌క్లేవ్, డ్యూస్ విల్లాస్, రాయల్ ఫంక్షన్‌హాల్, అనద బేహిల్స్, ఆనంద కవిత్వం, అల్కాపూర్ రోడ్ నెంబర్ 28.నుంచి 30.వరకు, వాసవి కాలనీలలో కరెంటు ఉండదు. అలాగే ఉదయం 8.గంటల నుంచి 8:30.గంటల వరకు ఇబ్రహీంబాగ్ గ్రామం, వాసవీ కాలేజ్, వైఎస్సార్ కాలనీ, కోహినూర్ ఎన్‌క్లేవ్, కుతుబ్‌షాహీ ఎన్‌క్లేవ్, పాషా కాలనీ, వెంకటేశ్వర కాలనీ, ఇవివి కాలనీ, పయనీర్ ఎస్టేట్, కేజీఎన్ జిరాక్స్ రోడ్ ప్రాంతాలలో కరెంటు ఉండదని వివరించారు. అలాగే స్నేహిత హిల్స్ ఫీడర్ పరిధిలో ఉదయం 7.గంటల నుంచి 7:30.గంటల వరకు స్నేహితాహిల్స్, పీరంచెరువు గ్రామం, వసతి, ఆనంద్ ఇ పార్క్, భాగ్యనగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 7:30.గంటల నుంచి 8.గంటల వరకు రఘురాం కాలనీ, ఇంద్రారెడ్డినగర్, పావని పెటెల్స్, రాధానగర్, సన్‌సిటీ ఫీడర్ పరిధిలో ఉదయం 6.గంటల నుంచి 6:30.గంటల వరకు హైదర్షాకోట్ గ్రా మం, లక్ష్మీనగర్, హిమగిరి కాలనీ, శాంతినగర్ ప్రాంతాలలో కరెంటు సరఫరా ఉండదని, ఇందుకు వినియోగదారులంతా సహకరించాలని సంబంధిత శాఖ అధికారులు కోరారు.

## గండిపేట మండలంలో వైభవంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు


ఖానాపూర్ గ్రామంలోని చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకలు జరుపుకుంటున్న క్రైస్తవుల దృశ్యం.

**నార్సింగి, మార్చి 29 ప్రభాతవార్త :** గండిపేట మండలంలో శుక్రవారం గుడ్‌ఫ్రైడే వేడుకలను క్రైస్తవులు వైభవంగా జరుపుకున్నారు. మండలంలోని బండ్లగూడలో ఉన్న డాన్‌బాస్కొ చర్చి, కిస్మత్‌పూర్‌లోని రాక్‌చర్చి, హైదర్షాకోట్, బండ్లగూడ, నార్సింగి, నెక్‌నాంపూర్, ఖానాపూర్, వట్టినాగులపల్లి గ్రామాలలో ఉన్న చర్చిలన్నీ వేడుకలకు హాజరైన భక్తులతో కిటకిటలాడాయి. చర్చి పెద్దలు, ఫాస్టర్లు ఏసుక్రీస్తు చూపించిన మార్గంలో పయనించి, తోటి వారికి సహాయం చేయాలని భక్తులకు ఉపదేశించారు. భక్తులంతా చర్చిలలో ఏసుక్రీస్తుకు సంబంధించిన కీర్తనలు ఆలపించారు. అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. ఖానాపూర్‌లోని చర్చిలో జరిగిన గుడ్‌ఫ్రైడే వేడుకలలో ఫాస్టర్ డేవిడ్ ప్రకాశ్, సునిల్‌బాబు, చర్చి అధ్యక్షులు రామేశ్వరం నర్సిహ్మా, సభ్యులు కృష్ణ, బిక్షపతి, శ్రీనివాస్, ప్రకాశ్, క్రిష్ణ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## బోరబండలో ...


గుడ్‌ఫ్రైడే సందర్భంగా బోరబండ సెయింట్ ఫ్రాన్సిస్ జేవియర్ చర్చ్‌లో ఏసుక్రీస్తు శిలువ మోసే ప్రదర్శనను ఇస్తున్న భక్తులు.

**యూసుఫ్‌గూడ, మార్చి 29, ప్రభాతవార్త :** గుడ్‌ఫ్రైడే సందర్భంగా బోరబండలోని సెయింట్ ఫ్రాన్స్ జేవియర్ చర్చ్‌లో క్రైస్తవ యూత్ సభ్యులు సంఘస్తులు కలిసి యేసుక్రీస్తు శిలువ మోసే విధానాన్ని అతను తన రక్తాన్ని చిందించి మానవ పాపాలను కడిగి శిలువపై కొట్టబడి మరణించిన విధానాన్ని కళ్ళకు కట్టినట్టుగా నాటక ప్రదర్శనతో చూపించడం జరిగింది.యేసుక్రీస్తు వారిని శిలువ వేసిన రోజు గుడ్‌ఫ్రైడేగా జరుపుకుంటారని పారిస్ ప్రీస్ట్ రెవరెండ్ ఫాధర్ శాంతమూర్తి అన్నారు.క్రైస్తవులు గుడ్‌ఫ్రైడే రోజు ఎంతో పవిత్రమైనదిగా భావిస్తారు. చర్చికి వెళ్ళి ప్రార్ధనలు చేస్తారు. తాము చేసిన పాపాల నుంచి రక్షించమని వేడుకుంటారు.దైవకుమారుడైన ఏసుక్రీస్తు సాధారణ మనిషిగా భూమి మీదకు వచ్చి మనుషులు పడే కష్టాన్ని అనుభవించాడు.బైబిల్ ప్రకారం గుడ్‌ఫ్రైడే అనేది ఒక విచార కరమైన రోజు..కానీ మానవాళిని పాపాల నుంచి రక్షించడం కోసం ప్రభువైన ఏసుక్రీస్తు ప్రాణాలను అర్పించిన రోజు...ఏసుక్రీస్తు శిలువ మీద ఏడు మాటలు పలికారని గుడ్‌ఫ్రైడే రోజు క్రైస్తవులు ప్రతి ఒక్కరు ఆ ఏడు మాటలు జ్ఞాపకం చేసుకుంటారు. తమని పాపాల నుంచి రక్షించడం కోసం ఏసుక్రీస్తు అనుభవించిన బాధను తలుచు కుంటారు. ఈకార్యక్రమంలో విక్టర్, ఎన్ విజయ్‌కుమార్, రాబిన్, జాకబ్, ఎడ్వర్డ్ జేమ్స్, జాన్ డిసూజా, ఆంటోనీ పాల్, ఆల్ఫోన్, బెంజ్‌మేన్, ఫాదర్ జోసెఫ్, తదితరులు పాల్గొన్నారు.

# కీలకంగా మారిన మల్కాజ్‌గిరి ఎంపి సీటు..

(మొదటి పేజీ తరువాయి)

ఇక ఇది ఇలా ఉండగ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి సైతం మల్కాజ్‌గిరిపైనే ప్రత్యేక దృష్టిని సారించిందని స్పష్టం అవుతుంది. ముందుగానే మల్కాజ్‌గిరి ఎంపి బిజెపిగా మాజీ మంత్రి ఈటల రాజేందర్‌ను ఖరారు చేసిన సంగతి తెలిసిందే. అన్ని పార్టీల కన్నా ముందుగానే బిజెపి టికెట్ ఆయనకు ఖరారు కావటంతో ఆ మరుసటి రోజు నుంచే తన వ్యక్తిగత, పార్టీ పరంగ మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో పర్యటిస్తూ మల్కాజ్‌గిరిని దక్కించుకోవటానికి పార్టీ క్యాడర్‌తో సమీక్షలు, సమావేశాలు జరుపుకుంటూ మంచి మెజార్టీతో గెలుస్తామన్న ధీమాలో బిజెపి పార్టీ శ్రేణులు ఉండి దూసుకపోతున్నారు. టికెట్ ఖారారు అయిన కొద్ది రోజులకే మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ విచ్చేసి పర్యటించి రోడ్‌షో చేసి బిజెపి శ్రేణులు, ఓటర్లను, అభిమానులను ఉత్తేజ పరిచినట్లుగా చెప్పవచ్చు. బిజెపి కూడ రాష్ట్రంలో పట్టణ ప్రాంతంగ అధిక ఓట్లు ఉన్న మల్కాజ్‌గిరి నియోజకవర్గంపైనే ఆశలు పెట్టుకుని పార్టీ నాయకులు పనిచేస్తున్నట్లు చెప్పవచ్చు. సిట్టింగ్ స్థానం కాంగ్రెస్ ది అయినప్పటికీ బిజెపికి అనుకూలంగ ఉందని మల్కాజ్‌గిరిపైనే దృష్టిని వివిధ ప్రాంతాల వలస ఓటర్లు కూడ అధికంగ ఉన్నారని,పట్టణ ప్రాంతం అధికంగ ఉన్నట్లు భావించి బిజెపి అధిష్టానం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు స్పష్టం అవుతుంది. కేంద్రంలో బిజెపి అధికారంలో ఉండటంతో ప్రస్తుత పరిస్థితితులు బిజెపికి అనుకూలంగ ఉన్నాయని బిజెపి భావిస్తుందని చెప్పవచ్చు. మల్కాజ్‌గిరిలో అత్యధికంగ ఓటర్లు ఉన్నందున ప్రధాని నరేంద్రమోదీని చూసి బిజెపికి అవకాశం ఇస్తారని, అనుకూలంగ ఉందని బిజెపి శ్రేణులు భావిస్తున్నట్లు తెలుస్తుంది. ఇదీ ఇలా కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలో ఉండటం, కేంద్రంలో బిజెపి అధికారంలో ఉండటంతో కాంగ్రెస్, బిజెపి పార్టీలు గెలుపు కోసం ఏర్పాట్లు చేసుకుంటూ ముందుకు వెళుతున్నాయి. ఇక బిఆర్‌ఎస్ పార్టీ కూడ మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేసుకుంటామన్న ధీమాలో ఉండి ప్రచారంలో ముందుకు వెళుతున్నట్లు చెప్పవచ్చు. ఇక బిఆర్‌ఎస్ పార్టీ విషయానికి వస్తే మాత్రం మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానంలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇటీవల జరిగిన ఎన్నికల్లో బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు గెలుపొందారని, పార్టీ ఎమ్మెల్సీలు కూడ ఉన్నట్లు, క్యాడర్, ఓటు బ్యాంకు ఉందంటూ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి ఎంపి సీటును కైవసం చేసుకోవటానికి అవకాశాలు ఉన్నట్లు బిఆర్‌ఎస్ పార్టీ భావిస్తుంది. మల్కాజ్‌గిరి ఎంపి బిఆర్‌ఎస్ అభ్యర్థిగా రాగిడి లక్ష్మారెడ్డికి టికెట్ ఇవ్వటంతో ముందుగా ఆయన పార్టీ ఎమ్మెల్యేలను, క్యాడర్‌ను అభ్యర్థి లక్ష్మారెడ్డి కలుస్తూ అంతర్గత సమావేశాలు, సమీక్షలు,సమావేశాలు చేసుకుంటూ ముందుకు వెళుతున్నట్లు స్పష్టం అవుతుంది. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండటంతో, కేంద్రంలో బిజెపి అధికారంలో ఉండటంతో బిఆర్‌ఎస్ పార్టీకి చెందిన కింది స్థాయి బిఆర్‌ఎస్ నాయకులు నియోజకవర్గాల నాయకులు కొందరు పార్టీని వీడి బిజెపి, కాంగ్రెస్ పార్టీలో చేరుతుండటంతో గులాబి పార్టీకి కొంత వరకు సంకటంగ మారింది. అయినా గత మాజీ సిఎం కెసిఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు గెలిపిస్తాయని, పార్టీకి మంచి పట్టు ఉందని, ఓటు బ్యాంకు ఉందని భావిస్తున్నారు. బిఆర్‌ఎస్ కూడ కొన్ని ప్రాంతాల్లో సమావేశాలు నిర్వహించి బిఆర్‌ఎస్‌ను గెలిపించాలని కోరటం జరుగుతుంది. ఏది ఏమైనా మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానం రాజకీయంగ కీలకంగ మారి ప్రస్థానం కొనసాగుతుందని చెప్పవచ్చు.

## భారీ మెజార్టీతో గెలిపించండి : బిజెపి అభ్యర్థి ఈటెల


సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి అభ్యర్థి ఈటెల

**నిజాంపేట్, మార్చి 29, ప్రభాతవార్త** మల్కాజగిరి పార్లమెంట్ అభ్యర్థి మాజీ మంత్రి ఈటెల రాజేందర్ నిజాంపేట్ కార్పోరేటర్ పరిధిలో కార్పోరేషన్ అధ్యక్షులు ఆకుల సతీష్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో బాగంగా బాచుపల్లి కౌలస్య కాలనీ పార్క్, నిజాంపేట్ శ్రీరాముల కుంట పార్క్ నందు మార్నింగ్ వాక్ చేస్తున్న పౌరులను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. 400 పార్లమెంట్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్నారని దానిలో భాగంగా మల్కాజ్‌గిరి దేశంలోనే అతి ఎక్కువ ఓట్లు కలిగిన స్థానమని, ఈ స్థానం నందు తనను గెలిపించడం ద్వారా కేంద్ర ప్రభుత్వంలో మలా ్కజ్‌గిరికి ప్రత్యేకమైన గుర్తింపు ఉంటుందని, అంతేకాకుండా మల్కాజ్‌గిరి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు కేటాయింపులు, అభివృద్ధి పనులు అమలు చేయడానికి వీలవుతుందన్నారు. తెలంగాణ ఉద్యమంలో నిబద్ధత అధికా రంలో ఉన్నా కూడా అదే నిబద్ధతతో ఉన్నామని, భవిష్యత్తులో ఎంపీగా గెలిపించిన కూడా అదే నిబద్ధతతో ప్రజా నాయకుడిగా ప్రజల సమస్యల పరిష్కారంలో నిబద్ధతను కొనసాగిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెం బ్లీ కన్వీనర్ బుచ్చిరెడ్డి, సీనియర్ నాయకులు మల్లారెడ్డి, రాష్ట్ర మహిళా మో ర్చా ఉపాధ్యక్షురాలు సులోచన, ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి నాగరాజు, కార్పోరేషన్ ప్రధాన కార్యదర్శి గొల్ల కృష్ణ, బిక్షపతి యాదవ్, ఉపాధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్, సత్యానారాయణ, సెక్రటరీ ప్రసాద్, అరుణ్, సుధాకర్‌రెడ్డి శేషారావు, అధికార ప్రతినిధి కౌశిక్ నాయుడు, కాశి, విజయ్ కుమార్, సుమ న్‌రావు, శ్రీనివాస్, ప్రసాద్‌రాజు, భూపాల్‌రెడ్డి, మాధవరావు, శరత్ ప్రభా కర్, ఎల్లస్వామి,

## అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ చట్టవిరుద్ధం

-ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ దిడ్డి సుధాకర్

-ఆప్ చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ

**సైఫాబాద్, మార్చి 29 ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యబద్ధంగా ప్రతిపక్షాలతో పోరాడే దమ్ములేక ప్రధాని మోదీ అణచివేత రాజకీయాలు చేస్తూ దర్యాప్తు సంస్థల ముసుగులో ప్రతిపక్ష పార్టీలను, మీడియాతో సహా అన్ని సంస్థలను బంధించి నియంత్రుత్వ పాలన కొనసాగిస్తున్నాడని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆరోపించారు. ప్రజాస్వామ్య ప్రక్రియ జరుగుతున్న దశలో విపక్షాల గొంతును మూయించే ప్రయత్నంలో భాగంగా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను చట్టవిరుద్ధంగా ఈడీతో అరెస్ట్ చేయించారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నకిలీ కేసులు బనాయించి చట్టవిరుద్ధంగా అరెస్ట్ చేసిన అరవింద్ కేజ్రీవాల్‌ను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 31న ఆమ్ ఆద్మీ పార్టీ 'చలో ఢిల్లీ' కార్యక్రమం నిర్వహిస్తుందని ఆయన వెల్లడించారు. రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆప్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాముగౌడ్, మహిళా విభాగం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హేమ జిల్లోజు, నర్సింగ్ యమునగౌడ్, అధికార ప్రతినిధి జువేద్ షరీఫ్, దివ్యాంగ విభాగం కన్వీనర్ దర్శనం రమే,నేతలు కొడంగల్ శ్రీనివాస్,మౌనికలతో కలిసి దిడ్డి సుధాకర్ ఆప్ చలో ఢిల్లీ వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ, బిజెపి తన పైశాచిక చర్యలలో భాగంగా భారత ప్రజాస్వామ్యాన్ని అణచివేయడానికి క్రమబద్దమైన ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు.

## తెలుగుదేశం ఎప్పటికీ తెలుగు ప్రజల గుండెల్లో ఉంటుంది

-టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సాయిబాబా

**ముషీరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటుందని సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా అన్నారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు లోయర్ ట్యాంక్‌బండ్‌లోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సాయిబాబా మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించి, పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలలో రాజకీయ చైతన్యం తెచ్చారని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా ఎల్లప్పుడూ ఎన్టీఆర్ స్ఫూర్తితో ప్రజల సంక్షేమం కోసం పోరాడుతూ ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, బాలరాజ్‌గౌడ్, పరశురాం, జి.యాదగిరిరావు, కప్పకృష్ణాగౌడ్, యవత శ్యా సుందర్, అన్నపూర్ణ, ప్రమీల, జాన్సీ, కిరణ్, ప్రకాష్, వెంకటేష్‌చౌదరి, భవాని శ్రీనివాస్, చంద్రమోహన్, సాయి, ప్రదీప్‌గౌడ్, భానుప్రకాష్, సత్యనారాయణ, రాజు, నరహరి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

### ఎలాంటి అవాంతరాలు లేకుండా చూస్తుంది

**శామీర్‌పేట మార్చి29,ప్రభాతవార్త :** యుఎఈకు వెళ్లే ఫోన్ పే యూజర్లు ఎవరైనా ఇకపై వారు యుపిఐని ఉపయోగించి మాషరేక్ వారి న్యూపే టెర్మినల్స్‌లో పేమెంట్లు చేయవచ్చు.ఇది పర్యాటక ,విరామ స్థలాలలో అందుబాటులో ఉంది.ఎలాంటి అవాంతరాలు లేకుండా,వేగవంతంగా పేమెంట్ చేసుకునే సౌకర్యాన్ని యూపిఐ కల్పిస్తుందని వెల్లడించింది.

## నాకు న్యాయం చేయాలి

-టీఎస్‌ఆర్టీసి యూనియన్ నాయకుడు రాజిరెడ్డి కోడలు పావని



నిరసన తెలుపుతున్న పావని

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** తన మామ అయిన రాజిరెడ్డి తనను కాపురానికి రానివ్వకుండా వేధిస్తున్నారని, తనకు న్యాయం చేయాలని టీఎస్ ఆర్టీసి యూనియన్ నేత రాజిరెడ్డి కోడలు పావని అన్నారు. శుక్రవారం రాజిరెడ్డి ఇంటి ముందు ఆమె ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన మామ పెళ్లి అయిన మూడో రోజు నుండే తనను వాళ్ల ఇంటికి రానివ్వకుండా చేస్తున్నారని ఆరోపించారు. తన బంగారం కూడా మొత్తం తీసుకుని, సీఎం రేవంత్‌రెడ్డి పేరు చెబుతూ పోలీసులను సైతం బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, పోలీస్ అధికారులు స్పందించి, తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## మైనర్ బాలికను హత్య చేసిన యువకుడు

**మైలార్‌దేవ్‌పల్లి,మార్చి 29 ప్రభాతవార్త :** మైనర్ బాలికను ఓ యువకుడు అతి దారుణంగా హత్య చేసిన సంఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోచోటు చేసుకుంది.మైలార్‌దేవ్‌పల్లి అడిషనల్ ఇన్‌స్పెక్టర్ తిమ్మప్ప కథనం ప్రకారం......అత్తాపూర్‌లోని సలీంనగర్‌కు చెందిన మొయిన్ అహ్మద్‌కు (31) భార్య,పిల్లలు కలరు.జల్‌పల్లి పహాడిషరీఫ్ ప్రాంతానికి చెందిన మైనర్ బాలిక (13)తో మొయిన్ అహ్మద్‌కు పరిచయం ఉంది.వారిద్దరి మధ్య వివాహ విషయమై గొడవ జరుగుతున్నది.ఈ నెల 28వ తేదీ రాత్రి మైలార్‌దేవ్‌పల్లి స్పోర్ట్స్ కాంప్లెక్స్ సమీపంలో మైనర్ బాలిక తలపై మొయిన్ అహ్మద్ పెద్ద రాయితో కొట్టడంతో సంఘటన స్థలంలోనే మృతి చెందింది.మైనర్ బాలికను హత్య చేసిన మొయిన్ అహ్మద్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని అన్ని కోణాలు నుంచి విచారిస్తున్నారు.

## సైదాబాద్‌లో వృద్ధుడి మెడలో చైన్ స్నాచింగ్

ఇద్దరిలో ఒక దొంగను పట్టుకుని పోలీసులకు అప్పగించిన స్థానిక యువకులు

**సైదాబాద్, మార్చి 29 ప్రభాతవార్త:** కారు దిగుతున్న వృద్ధుడి మెడలోనుంచి రెండు తులాల బంగారు గొలుసును తెంపుకుని పారిపోయిన సంఘటన సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మాదన్నపేటకు చెందిన ప్రకాష్(61) స్థానికంగా వెల్డింగ్ దుకాణం నిర్వహిస్తున్నాడు. శుక్రవారం సాయంత్రం శంకేశ్వర్ బజార్‌లో కారు దిగుతుండగా అదేసమయంలో ఆటోలో వచ్చిన ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ప్రకాష్‌ను చుట్టు ముట్టి భయబ్రాంతులకు గురిచేసి మెడలో ఉన్న రెండు తులాల బంగారు గొలుసును లాక్కుని పారిపోయారు. అయితే ప్రకాష్ వారితో పెనుగులాడుతూ వారిని పట్టుకునే క్రమంలో కింద పడడంతో తీవ్ర గాయాలకు గురయ్యాడు. ఇది గమనించిన స్థానిక యువకులు దొంగలను వెంబడించి వారిలో ఒకరిని పట్టుకున్నారు. మరొక దొంగ ఆటోలో పరారయ్యాడు. తాము పట్టుకున్న దొంగను పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.



## మృతుడి అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేత

**తలకొండపల్లి, మార్చి 29, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండలం ఆర్గకుంట తండా గ్రామ పంచాయతీలో శుక్ర వారం జరుప్లవత్ భీము దు అనారోగ్యంతో మృతి చెందాడు. గ్రామ కాం గ్రెస్‌పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న తలకొపల్లి కాం గ్రెస్ పార్టీ మండల అధ్య క్షుడు డోకూరి ప్రభాకర్‌రెడ్డి 3000 వేల రూపాయలు మరియు చందు చారిటబుల్ ట్రస్ట్ 3000 రూపాయల ఆర్థిక సహా యం చేయడం జరి గింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ మం డల అధ్యక్షుడు రమేష్ భానవత్ భీంలాల్ బసవత్ శ్రీరామ్ అభిషేక్ పండు శ్రీను గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు పిల్లలతో సహా తల్లి అదృశ్యం

**మొయినాబాద్, మార్చి 28 ప్రభాతవార్త:** గృహిణి ఇద్దరు పిల్లలు అదృ శ్యమైన సంఘటన మొయినాబాద్ మండలంలోని చిన్న మంగళారం గ్రామంలో చోటు చేసు కుంది. మొయినాబాద్ పోలీసులు ఈ సంఘటనకు సంబంధించి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 26వ తేదీన ఇంటి నుంచి బయటకు వెళ్లి తాను తిరిగి సాయంత్రం నాలుగు గంటలకు వచ్చేసరికి తన భార్య లావణ్య (35), కుమారులు జశ్వంత్ (9), కార్తీక్ (7) ఇంటి నుంచి తప్పి పోయారని చాకలి శంకర్ (48) అనే వ్యక్తి పోలీసు లకు గురువారం ఫిర్యాదు చేశారు. ఆమె మొబైల్ నెంబర్ కూడా స్విచ్ ఆఫ్ చేసి ఉందని తెలిపారు. చుట్టుపక్కల ప్రదేశాల్లో గాలించినా ఫలితం లేకుండా పోయిందని తెలిపారు. ఈ విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.



అదృశ్యమైన తల్లి, ఇద్దరు పిల్లలు

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**కొడంగల్, మార్చి 29ప్రభాతవార్త** మధుకర సేవా సమితిఅద్వర్యంలో శనివారం కొడంగల్‌లో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వికారాబాద్ జిల్లా మధుకర సేవా సమితి సభ్యులు కోరారు. మానవ సేవయే–మాధవ సేవాగా మధుకర సేవా సమితి అద్వర్యంలో జిల్లాలో గత ఐదు సంవత్సరాలుగా రక్తదాన శిబిరాలు, డెంటల్ వైద్య శిబిరాలు, పర్యావరణ కార్యక్రమాలు తదితర సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా కొడంగల్ పట్టణంలోని ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. స్థానిక మహేదేవుని ఆలయంలో శనివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2:30 గంటల వరకు నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరంలో ఆరోగ్య పరీక్షలు చేసుకొని తగిన మందులు సలహాలు పొందవచ్చన్నారు. కొడంగల్‌తో పాటు పరిసర గ్రామాల ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మధుకర సేవా సమితి సభ్యులు కోరారు.

## మేడ్చల్ అడ్వకేట్ బార్ అసోసియేషన్ నూతన కమిటీ



అడ్వకేట్ బార్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు

**మేడ్చల్, మార్చి 29. ప్రభాతవార్త :** మేడ్చల్ అడ్వకేట్ బార్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటిని ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షుడుగా చీదు హన్మంత్‌రెడ్డి, ఉపాధ్యక్షుడుగా బి వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఎస్ లింగారెడ్డి, సంయుక్త కార్యదర్శిగా మధన్ మోహన్, కోషాధికారిగా హనుమంతు, లైబ్రేరియన్‌గా ఎండి రహీం, కల్చరర్ సెక్రెట్రీగా సయ్యద్ జియాఉద్దీన్ తోసిఫ్, మహిళా ప్రతినిధిగా వి వాణి, సభ్యులుగా సంయుక్త, మహేందర్, అభిషేక్ గౌడ్, మురళీధర్‌రెడ్డి, ఉపేందర్‌లను ఎన్నుకుని కమిటిని ఏర్పాటు చేసుకున్నారు. న్యాయవాదులు పాల్గొన్నారు.

## నేడు తూంకుంటలో శ్రీమల్లిఖార్జునస్వామి నూతన ఆలయంలో విగ్రహాల ప్రతిష్ట



**శామీర్‌పేట, మార్చి 29, ప్రభాతవార్త** తూంకుంటలో నూతనంగ నిర్మించిన శ్రీమల్లిఖార్జునస్వామి (మల్లన్న) ఆలయంలో శ్రీమల్లిఖార్జునస్వామి విగ్రహాల ప్రతిష్ట శనివారం జరుగుతుందని, ఆదివారం కల్యాణోత్స వం, బోనాల కార్యక్రమాలు జరుగనున్నట్లు గ్రామ పెద్దలు పేర్కొన్నారు. రెండు రోజుల పాటు ప్రత్యేక పూజలు జరుగనున్నట్లు ఆలయ నిర్వాహకులు, గ్రామ పెద్దలు తెలిపారు. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ కేంద్రంలోని తూంకుంటలో శ్రీమల్లిఖార్జునస్వామి నూతన ఆలయంలో 30న శనివారం ఉదయం ధ్వజస్థంభం శంకుస్థాపన, ఆ తరువాత శ్రీమల్లిఖార్జునస్వామి విగ్రహా ప్రతిష్ట ప్రత్యేక పూజలు జరుగనున్నట్లు తెలిపారు. సాయంత్రం 4గంటలకు పుట్ట బంగా రంకు పోవుట, 5గంటలకు గంగకు పోవు కార్యక్ర మం ఉంటుందన్నారు. రాత్రి 9గంటలకు శ్రీమల్లిఖార్జునస్వామి, శ్రీభ్రమరాంబిక దేవి, గొల్ల కేతమ్మల ఒగ్గు కథ కార్యక్రమం ఉంటుందన్నారు. 31న ఆదివారం ఉదయం 6గంటలకు కొట్నం పెట్టటం, 9గంటలకు శ్రీమల్లిఖార్జు నస్వామి వారి కల్యాణోత్స వం, 11గంటలకు అగ్నిగుండాల కార్యక్ర మం, మధ్యాహ్నం 12.30గంటలకు గొలుసు తెంపుట కార్యక్రమాలు ఉంటాయని, మధ్యాహ్నం 3గంటలకు బోనాలు సమర్పించు కార్యక్రమం ఉంటుందని తూంకుంట గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఆదివారం మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే శ్రీమల్లిఖార్జునస్వామి విగ్రహాల ప్రతిష్ట, కల్యాణోత్స వం, బోనా ల కార్యక్రమాల్లో భక్తులు పాల్గొనాలని వారు కోరారు.

### వర్శిటీలో గూగుల్ సర్టిపికేషన్ కోర్సులు

పద్మశ్రీమోహన్‌బాబు దూరదృష్టితో స్థాపించబడిన మోహన్‌బాబు విశ్వ విద్యాలయం టాటా స్లైవ్ ఎంబియు 32వ వార్షిక దినోత్స వం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా ప్రముఖ సినీనటులు మోహన్‌లాల్ మరియు ముఖేష్‌రిషి ఆవిష్కరించారు. 100 ప్లస్ మంది విద్యార్థుల ప్రారంభ బ్యాచ్నిస్వాగతిస్తూ మొదటి కార్యక్రమం వచ్చేనెలలో ప్రారంభమవుతుంది.



స్పార్కెల్స్ వేసవి శిక్షణ కార్యక్రమం ముగింపు కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఆర్‌సిఓ డా.శారద వెంకటేష్

## స్పార్కెల్స్ వంటి వేసవి శిక్షణ కార్యక్రమాలు విద్యార్థుల ఎదుగుదలకు ఎంతో ఉపయోగం

**మొయినాబాద్, మార్చి 29 ప్రభాతవార్త:** స్పార్కెల్స్ వంటి వేసవి శిక్షణ కార్యక్రమాలు విద్యార్థుల ఉన్నత ఎదుగుదలకు ఎంతో ఉపయోగమని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ పాఠశాలల ఆర్‌సిఓ డా.శారదా వెంకటేష్ అన్నారు. చేవెళ్ల దగ్గరలోని తోల్కట్ట గ్రామంలో బాలికల రెసిడెన్సియల్ పాఠశాలలో గత 15 రోజులుగా జరుగుతున్న స్పార్కెల్స్ వేసవి శిక్షణ కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా జరిగిన ముగింపు కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత చదువులు చదువుకునేందుకు ఇప్పటి నుంచే మంచి మార్గాన్ని రూపొందించుకునేందుకు ఈ తరహా కార్యక్రమాలు చాలా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సీనియర్ పాత్రికేయులు, కవి, రచయిత సతీష్ చందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిత్యం బోధించడం అంటే చదవడమే (టీచింగ్ ఈజ్ రీడింగ్)నని అన్నారు. విద్యార్థులుకు నిత్యం బోధన చేసి ఉపాధ్యాయులు కూడా నిత్య విద్యార్థులుగా చదువుతూనే ఉంటారని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.రమాదేవి మాట్లాడుతూ ఈ వేసవి క్యాంపును విద్యార్థులకు ఉపయోగపడే రీతిలో ఎంతో అద్భుతంగా సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే బంట్వారం ప్రధానోపాధ్యాయురాలు పి.ఉషారాణి మాట్లాడుతూ పిల్లలకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని అన్నారు. ఎపి జర్నలిజం కాలేజీ డైరక్టర్ కిషన్ చందర్, తదితరులు మాట్లాడుతూ ఈ క్యాంపు నిర్వహించిన యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో నాలెడ్జ్ పార్టనర్స్ కూడా తమ విలువైన సలహాలు సూచనలు చేశారు. ఈ క్యాంపులో చేవెళ్ల, అమంగళ్, మోమిన్‌పేట్, మహేశ్వరం, బట్వారం, కోకల్, శంకర్‌పల్లి, జహీరాబాద్ పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలతో సమాజంలో గుర్తింపు




చలివేంద్రాన్ని ప్రారంభించిన పామెన భీమ్‌భరత్

**మొయినాబాద్, మార్చి 29 ప్రభాతవార్త:** సమాజంలో ప్రతి ఒక్కరూ ఏదో రూపంలో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, అప్పుడే మంచి గుర్తింపు లభిస్తుందని చేవెళ్ల నియోజకవర్గం అసెంబ్లీ కాంగ్రెస్ ఇన్‌చార్జి పామెన భీమ్‌భరత్ అన్నారు. మండలంలోని హిమాయత్‌నగర్ గ్రామానికి చెందిన కట్టమీది ప్రకాష్, కట్టమీది శ్రీనులు తమ తల్లిదండ్రులు కట్టమీది నరసింహా, సత్యమ్మల జ్ఞాపకార్థం హిమాయత్‌నగర్ చౌరస్తాలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని భీమ్ భరత్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగమని అన్నారు. సమాజంలో సేవా కార్యక్రమాలు చేసినప్పుడే మంచి కీర్తి ప్రతిష్టలు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పురాణం వీరభద్రస్వామి, వెంకట్‌రెడ్డి, ముదిగొండ రవియాదవ్, బైకని కుమార్ యాదవ్, సంగెం రాజు గౌడ్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కంజర్ల శేఖర్, పూడూరు రాజు, పూడూరు ప్రవీణ్, షాబాదు మధు, మాల ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక నేరాలు, లంచగొండితనాన్ని ప్రోత్సహిస్తున్న బిజెపి

### టిపిసిసి అధికార ప్రతినిధి గౌరీ సతీష్



కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మాట్లాడుతున్న టిపిసిసి అధికార ప్రతినిధి గౌరీ సతీష్

**మొయినాబాద్, మార్చి 29 ప్రభాతవార్త:** దేశంలో ఆర్థిక నేరాలు, లంచగొండితనాన్ని పెంచి పోషిస్తోంది భారతీయ జనతా పార్టీ (బిజెపి) మాత్రమే అని టిపిసిసి అధికార ప్రతినిధి గౌరీ సతీష్ విమర్శించారు. శుక్రవారం నాడిక్కడ ఆయన పార్టీ నాయకులతో కలిసి మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాస్థానం కల్పించుకుని ఎలక్ట్రోరల్ బాండ్ల అంశాన్ని బహిర్గతం చేయమని ఎస్‌బిఐ బ్యాం కును ఆదేశించడం ద్వారా దేశంలో ఆర్థిక వ్యహారాల సంగతి గుట్టు రట్టయ్యింది అన్నారు. రాష్ట్రానికి సంబంధించిన మేఘా కంపెనీ బిజెపికి అధిక మొత్తంలో ఎలక్ట్రోరల్ బాండ్ల రూపంలో ఇచ్చిన నిధులు రూ.1128 వేల కోట్లు కాగా ఇదే కంపెనీ రాష్ట్రంలో ఇచ్చిన కాంట్రాక్టుల్లో అవకతవకలకు పాల్పడిందని తెలిపారు. ప్రతిపక్షాలపై ఈడి, సిబిఐ, ఐటి దాడులు చేసి తన అసమర్థతను కేంద్రం చాటుకుంటుందని తెలిపారు. ప్రజల సొమ్మును ఆదానికి, అంబానికి దోచిపెడుతున్నారనేది బహిరంగ రహస్యమని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయడంలో ఆంతర్యం ఏమిటని ఆయా సంస్థల్లో పని చేసే ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మొయినాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాణయ్య, పిఎసిఎస్ చైర్మన్ చంద్రారెడ్డి, మరి రవీం దర్‌రెడ్డి, ఎంపిటిసిలు రాంరెడ్డి, కేబుల్ రాజు, బిసి సెల్ అధ్యక్షుడు వెంకటేష్, చంగల వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు అధ్యక్షుడు మల్లారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు అనంతరెడ్డి, పెద్దమంగళారం జంగారెడ్డి, ఆర్ రాజుగౌడ్, టి.భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీదే భవిష్యత్తు

### బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు భుమోల్లా కృష్ణయ్య

**వికారాబాద్ రూరల్, మార్చి 29, ప్రభాతవార్త** అందరూ కలిసికట్టుగా పనిచేస్తే పార్లమెంట్ ఎన్నికల్లో బంపర్ మెజార్టీతో విజయం సాధిస్తామని సీనియర్ నాయకుడు ఉద్యమకారుడు బిఆర్ఎస్‌టియూ జిల్లా అధ్యక్షుడు భుమోల్లా కృష్ణయ్య ఒక ప్రకటనలో ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో గ్రూపు రాజకీయాలు నాయకుల మధ్యన సమన్వయం లేకపోవడం వల్ల పార్టీని నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో జరిగిన పార్లమెంట్ స్థాయి మీటింగ్‌కు వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే పార్టీ సీనియర్ నాయకులకు ఉద్యమనాయకులకు సమా చారం ఇవ్వకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ఎంపి అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ దృష్టికి తీసుకెళ్లి అధిష్టానానికి వివరించేలా చూస్తామన్నారు. అందరూ సమన్వయంతో కలిసికట్టు గా పనిచేసే విధంగా పెద్దలు మాజీ సిఎం కేసీఆర్‌కు, మాజీ మంత్రి కేటీఆర్‌కు విన్నవించాలని కోరారు. వికారాబాద్ జిల్లాలో బిఆర్ఎస్‌పార్టీ చాలా బలంగా ఉందని బిఆర్ఎస్ పార్టీ క్యాడర్ కూడా బలంగా ఉందని పెద్దలు కేసిఆర్‌పై కేటిఆర్‌పై నమ్మకంతో ఉన్నారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీలోకి మధ్యలో వచ్చినవాళ్లు పదవులు అనుభవించి మధ్యలోనే పోతారని చివరకు మిగిలేది నికార్సైన నాయకులు ఉద్యమకారులు మాత్రమే అని తెలిపారు. టిఆర్ఎస్‌పార్టీ నాయకులు ఎవరూ కూడా పార్టీని విడవద్దని భవిష్యత్తు బిఆర్ఎస్‌పార్టీకే ఉందని ధీమా వ్యక్తం చేశారు. బడుగు బలహీన వర్గాల నాయకుడు చేవెళ్ల ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో 17 స్థానాల్లో విజయం ఖాయం

## ప్రజా ఆశీర్వాద యాత్రలో చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి



**పరిగి, మార్చి 29, ప్రభాతవార్త:** వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలోని 17 స్థానాలు బిజెపి విజయ దంక మోగిస్తుందని చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా శుక్రవారం పరిగి. రంగాపూర్ మండలాల్లోని పలు గ్రామాలలో యాత్ర కొనసాగింది. ఈ యాత్ర అనేక ప్రాంతాల మీదుగా పరిగి మండలం రంగాపూర్ మండలాల్లోకి ప్రవేశించింది. పరిగిలోని వివేకానంద విగ్రహం నుంచి ప్రారంభమై కొడంగల్ సర్కిల్ మీదుగా కొనసాగింది. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిని పలుకరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కేసిఆర్ పాలనపై ప్రజలు విశ్వాసం కోల్పోయిన కారణంగానే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందనిదుయ్య బట్టారు. రానున్న కాలంలో దేశంలో కాంగ్రెస్‌పార్టీ చేసేది ఏమీ లేదని పేర్కొన్నారు. దేశ ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి 400 సీట్లు రావడం ఖాయమన్నారు. కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని మండిపడ్డారు. దేశ అభివృద్ధి పథంలో మరింత దూసుకెళ్లాలంటే నరేంద్ర మోడీని మూడోసారి ప్రధానిగా ఎన్నుకోవాలని తెలిపారు. లోకసభ ఎన్నికల్లో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను బొంద పెట్టాలన్నారు. బిజెపి విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలకు అభ్యర్థులు కరువ య్యారని అన్నారు. ఇతర పార్టీల నుంచి అరువు తెచ్చుకుని నిలబెట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. మోడిని చూసి ఓటేయండి నాకు కాదు నాకు ఓటేస్తే మోడీకి వేసి నట్లే అని ప్రజలు చెప్పుకుంటూ ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రజాయాత్రతో నాకు కడుపు నిండినంత సంతోషంగా ఉందన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో కుటుంబ పాలనలే కొనకొనసాగుతున్నాయని ఆరోపించారు. రాష్ట్ర ప్రభు త్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందని ధ్వజమెత్తారు. ఇప్పు డు ఏ ముఖం పెట్టుకుని లోకసభ ఎన్నికల్లో ప్రజలను ఓట్లు అడుగుతారని నిలదీశా రు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



వాలీబాల్‌పోటీలు ప్రారంభిస్తున్న గ్రామస్తులు

## క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం

**తలకొండపల్లి ,మార్చి 29, ప్రభాతవార్త:** సమాజంలోని యువతీ యువకులు క్రీడల ద్వారా వారిలో మానసిక ఉల్లాసం పెరుగుతుందని పడకల్ మాజీ సర్పంచ్ కుమ్మరి శంకర్ అన్నారు. శుక్రవారం దేవునిపడకల్‌లో శ్రీవేంకటేశ్వర స్వామి బ్రహ్మో త్సవాల సందర్భంగా యువతి యువకులకు 18 జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీ ప్రారం భోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కమ్మరి శంకర్ మాట్లాడుతూ క్రీడల ద్వారా నేటి యువతకు ఎంతో ఉపయోగముందని శారీరక దారుఢ్యంతో పాటు సోదరభావం పెంపొందుతుందని ఆయన అన్నారు. చదువుతోపాటు యువకులు తను ఎంచుకున్న మార్గాన్ని లక్ష్యం చేకూరే వరకు ఆటలద్వారా ప్రయత్నం జరుగుతుందన్నారు. తమ లక్ష్యాలను సులువుగా చేరుకునేందుకు విద్యతో పాటు ఆటలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తమ గ్రామంలో ప్రత్యేక ఆటల పోటీలు నిర్వహించడం అభినందనీయమని ఆయన కొనియాడారు. వాలీబాల్ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు దేవుని పడకల్ ఉపసర్పంచ్ తిరుపతి పీఈటీ మల్లేష్ వాల్బాల్ కమిటీ అధ్యక్షుడు డీజే కుమారులు ఉచితంగా 90 మంది యువకులకు 77,500 విలువలగల డ్రస్సులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ నాయక్ శ్రీశైలం మాజీ ఉపస ర్పంచ్ తిరుపతి సత్యం పిఈటీ మల్లేష్ వాలీబాల్ కమిటీ అధ్యక్షుడు పి.మహేష్ బాలుదుర్గ శ్రీకాంత్ శ్రీశైలం నరసింహ జంగయ్య సాయి మల్లేష్‌లు పాల్గొన్నారు.



పోటీలో పాల్గొన్నవారికి డ్రస్సు లు అందించిన నిర్వాహకులు



దొంగలనుంచి పనిముట్లు స్వాధీనం చేసుకున్న పోలీసులు

## దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుల రిమాండ్

### దొంగతనాలకు ఉపయోగించే పనిముట్ల స్వాధీనం

**శామీర్‌పేట, మార్చి 29, ప్రభాతవార్త**

తరుచూ దొంగతనాలకు పాల్పడుతున్న ఐదు మంది నిందితులను పోలీసులు పట్టుకుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. శుక్రవారం శామీర్‌పేట పోలీసులు ఈ చోరీల విషయాన్ని వెల్లడించారు. శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో వ్యవసాయ బావుల వద్ద, ఊరి చివరలో కొత్తగా నిర్మిస్తున్న ఇళ్లల్లో కరంట్ వైర్లు, బోర్‌మోటార్లు, ఇత్తడి ట్యాప్స్, టివిలు, గ్యాస్ సిలిండర్లు, గ్యాస్ స్టౌవులు, వాహనాల బ్యాటరీలు తరుచూ దొంగతనాలు జరుగుతుండటంతో శామీర్‌పేట పోలీసులు ప్రత్యేకంగ వాటిపై దృష్టి సారించినట్లు, పోలీసులు గస్తీ నిర్వహిస్తుండగ ఉప్పరిపల్లి గ్రామ శివారలోని ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డుపైన ఒక ఆటోలో కొంత మంది వ్యక్తులు పోలీసులను చూసి పారిపోతుండగ శామీర్‌పేట పోలీసుల చాకచక్యంగా వారిని పట్టుకుని విచారించటం జరిగిందని పోలీసులు తెలిపారు. అయితే వారు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో దాదాపు 18దొంగతనాలు చేసినట్లు అందులో శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో 6 చోట్ల దొంగతనాలు చేసినట్లు ఐదు మంది నిందితులు ఒప్పుకున్నట్లు తెలిపా రు. మళ్లీ దొంగతనం చేయటానికే వచ్చినట్లు వారు తెలుపటం జరిగిం దని పోలీసులు తెలిపారు. అయితే వారి నుంచి దొంగతనాలకు ఉపయోగించిన బజాజ్ ప్యాసింజర్ ఆటో, దొంగతనాలు చేయటానికి ఉపయోగించే పనిముట్లు టి స్పానర్స్(2), ఎలక్ట్రికల్ హ్యాండ్ గ్రాయిండర్ (1), చిసెల్ (చిన్న గునపం) (1), కటింగ్ ప్లేయిర్స్ (2), రింగ్ పాన 18,19 ఇంచ్ టుసైడ్స్1, 25,28 ఇంచ్స్ టు సైడ్ పాన 1, స్క్రూడ్రైవర్ 1, అడ్జెస్టబుల్ 300ఎంఎం వ్రెంచ్1, హాండ్ ఖనీఫ్ 1, ఆక్స బ్లేడ్స్1 లను వారి నుంచి స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ దొంగల ముఠా ఎవరు లేని ప్రదేశాలలో, ఊరి చివార్లలో ఉన్న వ్యవసాయ బావుల వద్ద మోటర్ వైర్లు, నిలిచి ఉన్న వాహనాల బ్యాటరీలను, కొత్తగ నిర్మిస్తున్న ఇళ్ల వద్ద కరంట్ వైర్లను, ప్లంబింగ్ వస్తువులను, ఆలయాల్లో హుండీలను దొంగిలించి వాటిని స్క్రాప్‌లో అమ్ముకుని వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తారని పోలీసులు తెలిపారు. ఈ దొంగతనాలకు పాల్పడిన ముఠాను పట్టుకోవటంలో చాకచ క్యంగా వ్యవరించిన పోలీస్ సిబ్బందిని శామీర్‌పేట సిఐ శ్రీనాథ్, డిటెక్టివ్ సిఐ నర్సింహ్మ రాజులు అభినందించారు. ఈ చోరీలకు పాల్పడిన షేక్ ఖాదర్, షేక్ ఖయ్యూమ్. షేక్ నయీమ్, షేక్ మమ్మద్. షేక్ రహీంలు వీరు అంత నిర్మల్ జిల్లాకు చెందిన వారు అని వ్యవసా యం,కూలీలు చేస్తారని అయితే వీరు తరుచూ దొంగతనాలకు పాల్పడు తున్నట్లు పోలీసులు తెలిపారు. వీరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

### నేడు ఘట్‌కేసర్‌లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఘట్‌కేసర్, మార్చి 29, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ విద్యుత్ ఉపకేంద్రం పరిదిలో శనివారం నిర్వహణ మరమ్మత్తుల కారణంగా కరెంట్ గంట సేపు ఉండదని ఏఈ జి.సతీష్‌కుమార్ తెలిపారు. కొండాపూర్ 11 కేవీ ఫీడర్ పరిధిలోని కొండాపూర్, ప్రైమ్‌లాండ్‌కాలనీలో ఉదయం 7 గంటల నుంచి 7:30 గంటల వరకు విద్యుత్‌ను నిలిపివేస్తున్నామని తెలిపారు. బాలాజీనగర్ 11 కేవీ ఫీడర్ పరిధిలోని బాలాజీనగర్, గుంటిగూడెం, ఇడబ్ల్యుఎస్‌కాలనీ, గాంధీనగర్‌కాలనీలో ఉదయం 7:30 గంటల నుంచి 8 గంటల వరకు కరెంట్ ఉండదని వినియోగదారులు గమనించి తమకు సహకరించాలని ఏఈ కోరారు.

### నేడు నారపల్లిలో..

**ఘట్‌కేసర్, మార్చి 29, ప్రభాతవార్త:** నారపల్లి విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో శనివారం అత్యవసర మరమ్మత్తుల కారణంగా పలుకాలనీకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు నారపల్లి ఏఈ వి.ప్రదీప్‌కుమార్ తెలిపారు. నారపల్లి 33/11 కేవీ ఉపకేంద్రం పరిదిలోని 11 కేవీ ఏపీ మీట్ ఫీడర్ పరిదిలోని గణేశ్‌నగర్, బాబానగర్, మహాలక్ష్మిపురం, సురేందర్‌రెడ్డినగర్, సప్తగిరి కాలనీ–2, దివ్యనగరర్‌రోడ్డులో ఉదయం 8 గంటల నుంచి 8:30 గంటల వరకు కరెంట్ నిలిపివేస్తున్నామని తెలిపారు. నారపల్లి 11 కేవీ ఫీడర్ పరిధిలోని సప్తగిరికాలనీ, నారపల్లి వీకర్‌సెక్షన్, రేవతిరైస్‌మిల్, నారపల్లిలో ఉదయం 8:30 గంటల నుంచి 9 గంటల వరకు కరెంట్ ఉండదని వినియోగదారులు గమనించి తమకు సహకరించాలని ఏఈ ప్రదీప్‌కుమార్ కోరారు.



లక్ష్మీ నరసింహా స్వామి కళ్యాణోత్సవాన్ని హాజరైన భక్తులు

## ఘనంగా లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం

**బొంరాస్‌పేట్, మార్చి 29ప్రభాతవార్త** భక్తుల ఇలవేల్పుగా వెలుగొందుతున్న లక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 8వ వారి ృకోత్సవం సందర్భంగా శ్రీలక్ష్మీ నరసింహస్వామి కళ్యాణంను నిర్వహకులు పుల్కా అనంతయ్య, పంతులు జ్యోషి సత్యనారాయణ అద్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. కాకరవాణి ప్రాజెక్టు నుంచి దేవాలయం వరకు జల్దీ కార్యక్రమంతో ఊరేగింపుగా దేవాలయంకు చేరుకున్నారు. అనంతరం గణపతి పూజ, లక్ష్మీ నరసింహా స్వామి కళా ృణం, నవగ్రహ పూజలు, హోమం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి

### కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి



**కొడంగల్, మార్చి 29ప్రభాతవార్త** అభాగ్యులకు అండగా సీఎం సహయ నిధి ఎంతో దోహదప డుతుందని కాంగ్రేస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎనుము ల తిరుపతిరెడ్డి అన్నారు. ఆర్థిక స్తోమత లేని పేదవారికి కార్పోరేట్ ఆసు పత్రుల్లో ఖరీదైన వైద్యం అందించేందుకు గాను ముఖ్యమంత్రి సహయ నిధి నుంచి రూ.3లక్షల ఎల్‌ఓసీ చెక్కును అందించారు. హైద్రాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కొడంగల్ మండలం రుద్రారం గ్రామానికి చెందిన రవిగౌడ్ కుటుంబ సభ్యులకు శుక్రవారం తిరుపతిరెడ్డి రూ.3లక్షల ఎల్‌ఓసీ చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆర్థికంగా స్తోమత లేని వారికి కార్పోరేట్ ఆసుపత్రుల్లో మె రుగైన వైద్యం అందించేందుకు కాంగ్రేస్ ప్రభుత్వం సీఎం సహాయ నిధి నుంచి నిధులను మంజూరీ చేస్తు ఆదుకుంటున్నదని అన్నారు. ఈ సం దర్భంగా రుద్రారం కాంగ్రేస్ నాయకులు అంబయ్యగౌడ్ తదితరులున్నారు.

## పూడూరులో ప్రజా ఆశీర్వాద యాత్ర

**పూడూరు, మార్చి 29, ప్రభాతవార్త :** గ్రామాల అభివృద్ధికోసం కేంద్రప్రభుత్వం ఇచ్చే నిధులను రాష్ట్రం ఇతర అవసరాలకోసం వాడుకోవడం ఎంతవరకు సమంజసమని భారతీయ జనతాపార్టీ చేవెళ్ల ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వరరెడ్డి ప్రశ్నించారు. ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా శుక్రవారం పూడూరు మండలం పరిధిలోని చింతల్‌పల్లి, నిజాంపేట్ మేడిపల్లి, మంచన్‌పల్లి తదితర గ్రామాల్లో జరిగిన సమావేశాల్లో పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మోసపూరిత వాగ్దానాలు చేసి ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుందన్న ఆశతోతాను ఆపార్టీలో కొనసాగానని, అందుకు బిన్నంగా అప్పులపాలు చేసిందని ఆరోపించారు. తాను ఎంపిగా కొనసాగిన రోజుల్లో ప్రజాసమస్యల కోసం కృషిచేశానని వివరించారు. తనను చేవెళ్ల ఎంపిగా ఆశీర్వదిస్తే ఈ ప్రాంత ప్రజలకు మరొక్కసారి సేవాచేసే భాగ్యం కల్పించినవారు అవుతారని కోరారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో విశ్వేశ్వరరెడ్డికి పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. ఈ కార్యక్రమంలో పరిగి అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ మారుతీకిరణ్ బూనేటి. మండల పార్టీ అద్యక్షుడు రాఘవేందర్, సెంట్రల్ ఫిలీం సెన్సార్‌బోర్డు సభ్యులు మల్లేశంపటేల్ , జిల్లా పార్టీ నాయకులు, పరమేశ్వర్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి రవీందర్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రాఘవేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు వెంకటయ్య, శ్రీనివాస్‌చారి, నాయకులు పాల్గొన్నారు.



శ్రీచైతన్య పాఠశాలకు తాళం వేస్తున్న మున్సిపల్ అధికారులు

## ఆస్తి పన్ను చెల్లించని పాఠశాలకు తాళం వేసిన అధికారులు

**చేర్యాల, మార్చి 29, ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాలకు మున్సిపల్ అధికారులు శుక్రవారం తాళం వేశారు. పాఠశాల భవనానికి సంబంధించిన పన్ను చెల్లించడంలేదనీ, ఎన్నిసార్లు యజమానులకు నోటీసులు ఇచ్చినా పట్టించుకోకపోవడంతో తాళం వేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పాఠశాలలు, కాలేజీలు, ఫంక్షన్‌హాల్స్, పెట్రోల్‌బంకులు, సినిమా థియేటర్లు, బకాయి ఉన్న వారు వెంటనే పన్ను చెల్లించాలని ఆస్తి పన్నుల వడ్డీపై 90 శాతం రాయితీ ఉందని ఈ అవకాశం ఈనెల 31 వరకు మాత్రమే ఉన్నందున ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్, సర్వర్, శ్రీనివాస్, శశి ప్రీతం, గంగాధర్, వెంకటేశ్, శ్రావణ్ తదితరులు ఉన్నారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిని సన్మానించిన మంత్రి



యూత్ కాంగ్రెస్ నాయకుడిని సన్మానిస్తున్న మంత్రి

**సంగారెడ్డి మున్సిపాలిటి మార్చి 29,ప్రభాతవార్త:** డాక్టరేట్ పొందిన యూత్ కాంగ్రెస్ హత్నూర మండల అధ్యక్షుడు వరిగుంతం కృష్ణ శుక్రవారం రాష్ట్ర ఆరోగ్యశాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి దామోదర్ రాజనర్సింహను సంగారెడ్డిలోని ఆయన నివాసంలో కలిశారు. తనకు అందిన డాక్టరేట్ సర్టిఫికెట్‌ను మంత్రికి చూపించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ వరిగుంతం కృష్ణను సన్మానించారు. మంత్రిని కలిసినవారిలో టిపిసిసి సోషల్ మిడియా ఇన్‌చార్జి ఎస్.సురేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు సతీష్, అనిల్, శ్రీధర్, శంకర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన జడ్పీటిసి



సిఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లోచేరిన జడ్పీటిసి ఆంజనేయులు

**హత్నూర, మార్చి 29, ప్రభాతవార్త:** మాజీ ఎంపిపి, ప్రస్తుత జడ్పీటిసి పి.ఆంజనేయులు బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేశారు. శుక్రవారం హైదరబాద్‌లోని సిఎం క్యాంప్ కార్యాలయంలో సిఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువ కప్పుకొని పార్టీలో చేశారు. హత్నూర మండలం బోర్పట్ల గ్రామానికి చెందిన పి.ఆంజనేయులు రాజకీయ అరంగ్రేటరంతో ఎంపిటిసిగా గెలిపి, హత్నూర ఎంపిపిగా ఎన్నికయ్యారు. అనంతరం జడ్పీటిసి ఎన్నికలలో బిఆర్ఎస్ తరపున పోటీచేసి హత్నూర జడ్పీటిసిగా ఎన్నికయ్యారు.

## సైబర్ నేరాలపై బడంపేటలో అవగాహన



మాట్లాడుతున్న ఎస్ఐ సుభాష్

**హత్నూర మార్చి 29, ప్రభాతవార్త:** సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ సుభాష్ అన్నారు. శుక్రవారం హత్నూర మండలం బడంపేట గ్రామంలో నిర్వహించిన సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో చేపట్టిన ఉపాధి హామీ పథకం కూలీలు, గ్రామస్థులలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు పంపించే అనుచిత లింక్‌లను క్లిక్ చేయవద్దని, ఉచిత డబ్బుల ఆశ చూపించే ఫోన్‌లకు స్పందించవద్దని, ఒటిపిలు చెప్పవద్దని సూచించారు. సైబర్ మోసం జరిగితే వెంటనే 1930 నెంబర్‌కు ఫోన్ చేయాలని ఆయన సూచించారు.

## కాంగ్రెస్ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి

### సిద్దిపేట నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ

**సిద్దిపేట రూరల్, మార్చి 29, ప్రభాతవార్త :** కాంగ్రెస్ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని..సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకుందామని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ అన్నారు. హైదారాబాద్‌లోని గాంధీభవన్‌లో శుక్రవారం సిద్దిపేట నియోజకవర్గంలోని సిద్దిపేట రూరల్ మండలం బస్వాపూర్ మాజీ సర్పంచ్ సదాశివరెడ్డి, వెంకటాపూర్ మాజీ సర్పంచ్ మల్లయ్య,తోర్నాల మాజీ సర్పంచ్ దేవయ్య,రాంపూర్ గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కొండూరు రాజుతో పాటు తాజా మాజీ సర్పంచ్‌లు తదితరులు బిఆర్ఎస్ పార్టీకి రాం రాం చెప్పి పూజల హరికృష్ణ అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు.బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న తొమ్మిదిన్నర యేండ్లలో గ్రామాల అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. ధనిక రాష్ట్రంగా పేరున్న తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ఎస్ పాలనలో అప్పులు రాష్ట్రంగా మార్చారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన అరు గ్యారెంటీలలో ఇప్పటికే నాలుగు గ్యారెంటీలను అమలు చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి తీరుతుందన్నారు. పార్లమెంటు ఎన్నిక ల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపుకోసం సైనికుల్లా పని చేద్దామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అంజిరెడ్డి, మహేందర్‌రెడ్డి, మల్లారెడ్డి పాల్గొన్నారు.




కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుంటున్న దృశ్యం

# మహిళా మండలి సమాఖ్య భవనం పూర్తయ్యేది ఎన్నడో?

**నర్సాపూర్, మార్చి 29, ప్రభాతవార్త:** నర్సాపూర్‌మున్సిపాలిటీ పరిధిలోని 4 వ వార్డు లోగల తురారాం తండాలో మహిళా మండలి సమాఖ్య భవనం అసంపూర్తిగా వదిలివేశారు. ఈ భవన నిర్మాణం ఎప్పుడు పూర్తవుతుందోనని ఆ తండావాసులు ఎదురు చూస్తున్నారు. ఈ భవన నిర్మాణానికి గాను 10 లక్ష లు మంజూరు కాగా భవన నిర్మాణాన్ని చేపట్టారు.కాగా సదరు కాంట్రాక్టర్ నిధులు ఉన్నంత వరకు కొంత పనులుచేపట్టి మిగతా పనులు నిధుల కొరత వల్ల వదిలివేశారు. ఈ మేరకు గత మూడు సంవత్సరాలుగా ఎక్కడ వేసిన గొంగళి అన్న చందంగా తయారైంది.ఈ భవనానికి స్లాబ్ వేసి గాలికి వదిలి వేశారు. కాగా గోడలు,కిటికిలు, తలుపులు, ఏర్పాటుచేసి ప్లాస్టరింగ్ పనులు పూర్తి చేస్తె ఈ భవనం వినియోగంలోకి వస్తుంది.ఇందుకు సంబందించిన చౌకోట్లు, కిటికిలు తదితర సామాగ్రి తండాలోని ప్రభుత్వ పాఠశాలలో ఉంచారు. ఈ మేరకు సంబందిత అధికారులు స్పందించి మహళా మండలి సమాఖ్య భవనం నిర్మాణానికి మరిన్ని నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.



తుకారాం తండాలో అసంపూర్తిగా వదిలివేసిన మహిళా మండలి సమాఖ్య భవనం



బ్రహ్మోత్సవాలను ప్రారంభిస్తున్న మధుసూదనానంద సరస్వతి స్వామి

## నాచగిరిలో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

**వర్గల్, మార్చి 29 (ప్రభాతవార్త):** రాష్ట్రంలో రెండవ యాదాద్రిగా విరాజిల్లుతున్న నాచగిరి శ్రీలక్ష్మీనృసింహస్వామి నవాహ్నిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రీక్షేత్రం పీఠాధిపతి మధుసూదనానంద సరస్వతిస్వామి జ్యోతి ప్రజ్వలనచేసి బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు. ఇందులో భాగంగా మొదటి రోజు విశ్వక్సేనారాధన, స్వస్తి పుణ్యాహవచనము, రక్షాబంధనము, చంద్రవాహనోత్సవ సేవ, మృత్యంగ్రహణము, అంకురార్పణము, నీరాజనము, మంత్రపుష్పము, తీర్థప్రసాద వినియోగము కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి అన్నపూర్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బందితో పాటు భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## నర్సాపూర్ వార్డులో పర్యటించిన మున్సిపల్ చైర్మన్



6వ వార్డులో పర్యటిస్తున్న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ తదితరులు

**నర్సాపూర్, మార్చి 29, ప్రభాతవార్త:** నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డుతో పాటు తదితర వార్డులో శుక్రవారం మున్సిపల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్, వైస్ చైర్మన్ నహిమొద్దీన్‌తో కలిసి పర్యటించారు. ఈసందర్భంగా ఈ వార్డులో నెలకొన్న సమస్యలను వార్డు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవార్డులో వేసవి కాలంలో నీటి ఎద్దడిరాకుండా ఉండటానికి మున్సిపల్ అద్వర్యంలో నూతనంగా మూడు బోర్లను తవ్వించామన్నారు. దీంతో ఈ వార్డులో నీటి సమస్యలు లేకుండా చేశామని ఆయన తెలిపారు. అంతేగాక పారిశుధ్యం వీధిదీపాలు వంటి సమస్యలు తలెత్తకుండా చేస్తామని మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద రమేశ్‌గౌడ్, ప్రజలు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డల వివాహాలకు పుస్తెలు మెట్టెలు అందజేత

**కొల్చారం, మార్చి 29 ప్రభాతవార్త:** మండల పరిధిలోని తుక్కాపూర్ గ్రామానికి చెందిన మంగలి దుర్గమ్మ, పోచయ్య దంపతుల కుమార్తె పావని వివాహానికి, రాంపూర్ గ్రామానికి చెందిన తంగెల మాధవి, యాదగిరి దంపతుల కుమార్తె మానసల వివాహానికి రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు రఘువీరారెడ్డి సహకారంతో శుక్రవారం పుస్తె మెట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు పాతూరి దయాకర్‌గౌడ్, తుక్కాపూర్ బూత్ అధ్యక్షులు ఆయిలు కృష్ణ, రాంపూర్ బూత్ అధ్యక్షులు ఆకుల కృష్ణ, నాయుకులు తదితరులు పాల్గొన్నారు.

## అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ చట్టవిరుద్ధం

**సైఫాబాద్, మార్చి 29 ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యబద్ధంగా ప్రతిపక్షాలతో పోరాడే దమ్ములేక ప్రధాని మోదీ అణచివేత రాజకీయాలు చేస్తూ దర్యాప్తు సంస్థల ముసుగులో ప్రతిపక్ష పార్టీలను, మీడియాతో సహ అన్ని సంస్థలను బంధించి నియంత్రుత్వ పాలన కొనసాగిస్తున్నాడని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆరోపించారు. ప్రజాస్వామ్య ప్రక్రియ జరుగుతున్న దశలో విపక్షాల గొంతును మూయించే ప్రయత్నంలో భాగంగా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను చట్టవిరుద్ధంగా ఈడీతో అరెస్ట్ చేయించారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నకిలీ కేసులు బనాయించి చట్టవిరుద్ధంగా అరెస్ట్ చేసిన అరవింద్ కేజ్రీవాల్‌ను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 31న ఆమ్ ఆద్మీ పార్టీ 'చలో ఢిల్లీ' కార్యక్రమం నిర్వహిస్తుందని ఆయన వెల్లడించారు. రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆప్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాముగౌడ్, మహిళా విభాగం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హేమ జిల్లోజు, నర్సింగ్ యమునగౌడ్, అధికార ప్రతినిధి జువేద్ షరీఫ్, దివ్యాంగ విభాగం కన్వీనర్ దర్శనం రమే, నేతలు కొడంగల్ శ్రీనివాస్, మౌనికలతో కలిసి దిడ్డి సుధాకర్ ఆప్ చలో ఢిల్లీ వాల్‌పోస్టర్‌ను విడుదలచేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ, బిజెపి తన పైశాచిక చర్యలలో భాగంగా భారత ప్రజాస్వామ్యాన్ని అణచివేయడానికి క్రమబద్ధమైన ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు.



మాట్లాడుతున్న రఘునందన్‌రావు

## ఆ రెండు పార్టీల డీఎన్ఏ ఒక్కటే : రఘునందన్‌రావు

**చిన్నశంకరంపేట, మార్చి 29,ప్రభాతవార్త:** కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల డీఎన్ఏ ఒక్కటే అని, ఆ రెండూ కుటుంబ పార్టీలే అయినందున వారిని ఓడించాలని మాజీ ఎమ్మెల్యే, బిజేపి మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో బిజెపి మండలాధ్యక్షుడు పోగుల రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలంటే ఢీల్లిలో మోదీ ఉండాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నేరవెర్చకుండానే రాష్ట్ర ప్రజలను ఎ మొఖం పెట్టుకొని ఓట్లడుగుతారని ప్రశ్నించారు. బిఆర్ఎస్ నాయకులు అవినీతికి పాల్పడ్డారు కాబట్టే కవిత తిహార్ జైలుకు వెళ్లిందని, ఇక కారు ఖాళీ అయిందన్నారు. బీఆర్ఎస్ పరిస్థితి మునిగిపోతున్న నావలా తయారయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని ఇంటింటికి తిసుకెళ్లాలన్నారు. ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు జనగామ మల్లారెడ్డి, పంజా విజయ్, నందారెడ్డి, నరేందర్, ఆకుల రాజు, దశరథం,పోతురాజు పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## భగవంతుని కృప అందరిపై ఉండాలి

### -ఇఫ్తార్ విందులో పాల్గొన్న టీపీసీసీ కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి

**వెల్దుర్తి, మార్చి 29 ప్రభాతవార్త:** భగవంతుని కృప అందరిపై ఉండాలని, ముస్లింలకు అతి పవిత్రమైన రంజాన్ పడుగను కఠోరమైన ఉపవాస దీక్షలో ఉండి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారని టీపీసీసీ కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి అన్నారు. శుక్రవారం వెల్దుర్తిలోని మసీదులో స్థానిక కాంగ్రెస్ నాయకులు అవుసుల మల్లేశం ముస్లింలకు ఇఫ్తార్‌విందు ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలకు అతి పవిత్రమైన రంజాన్ పడుగను కఠోరమైన ఉపవాస దీక్షలో ఉండి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారని అన్నారు. భగవంతుడు అందరిపై కృప చూపాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు కరుణాకర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, పోతారెడ్డి, మల్లేశం, హనుమేష, నిరంజన్‌రెడ్డి, కాంగ్రెస్‌నాయకులు పాల్గొన్నారు. అనంతరం వీరిని మసీదు కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## సంజీవరెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**పాపన్నపేట, మార్చి 29, ప్రభాతవార్త:** కాంగ్రెస్ నాయకులు, ఏడుపాయల వనదుర్గా భవాని ఆలయ కమిటీ మాజీ ధర్మకర్త రంగమొళ్ల సంజీవరెడ్డి మృతి పార్టీకి, రెడ్డి సంఘానికి తీరని లోటని రెడ్డి సంఘం మండల అధ్యక్షుడు గడీల శేషశయనరెడ్డి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన సంజీవరెడ్డి చికిత్స అందుకుంటూ శుక్రవారం కానరాని లోకాలకు చేరిపోయారని విచారం వ్యక్తం చేశారు. పార్టీ అభ్యున్నతికి, రెడ్డి సంఘానికి సంజీవరెడ్డి అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. సంజీవరెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చి సానుభూతి ప్రకటించారు.

## బిజెపికే యాదవ సంఘం సభ్యుల మద్దతు

**నర్సాపూర్, మార్చి 29, ప్రభాతవార్త:** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికే తమ మద్దతు ఉంటుందని అచ్చంపేట యాదవ సంఘం సభ్యులు తెలిపారు.శుక్రవారం నర్సాపూర్ పట్టణంలో బిజెపి నాయకులు వాల్దాస్ మల్లేష్‌గౌడ్ అద్వర్యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా బిజెపి నాయకులు వాల్దాస్ మల్లేష్‌గౌడ్ వద్ద యాదవ సంఘం సభ్యులు తమ మద్దతు బిజెపి పార్టీకే నని వారు ప్రకటించారు. దేశాభివృద్ధికి, రాష్టాభివృద్ధి కి పాటు పడుతున్న బిజెపి పార్టీకే తమ మద్దతు ఉంటుందని వారు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు గొల్లసత్తయ్యయాదవ్, రాములుయాదవ్, అర్జున్‌యాదవ్, నర్సింలు యాదవ్ , బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మల్లేష్‌గౌడ్ సమక్షంలో బిజెపికి మద్దతు తెలుపుతున్న యాదవ నేతలు

# కార్మికులకు రూ.26 వేల వేతన ఒప్పందాన్ని అమలు చేయాలి

**గుమ్మడిదల, మార్చి 29 ప్రభాతవార్త:** పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలను పరిగణలోకి తీసుకుంటూ పరిశ్రమల్లో పని చేస్తున్నటువంటి కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేల జీవోను వెంటనే అమలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రాజయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గుమ్మడిదల మండలం బొంతపల్లి పారిశ్రామిక వాడలో కార్మికుల నివాసాల వద్దకు వెళ్లి సీఐటీయూ కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కె. రాజయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో రోజురోజుకూ పెరుగుతున్నటువంటి నిత్యావసర సరుకుల ధరలను పరిగణిలోకి తీసుకుంటూ కార్మికుల కనీస వేతనం రూ. 26 వేల జీవోను వెంటనే అమలు చేయాలని, పరిశ్రమల్లో కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్నటువంటి ప్రతి ఒక్కరికీ ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాద భీమా లాంటి సౌకర్యాలను వెంటనే అమలు చేయాలన్నారు. ఎందరో కార్మికులు పరిశ్రమలలో ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నప్పటికీ పరిశ్రమ యాజమాన్యాలు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం లేని పరిశ్రమలపై సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొన్ని పరిశ్రమల్లో 12 గంటల పని వేళలను తొలగిస్తూ 8 గంటల పనివేళలు కల్పించాలని, లేనిపక్షంలో అట్టి పరిశ్రమల మందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో న్యూల్యాండ్ పరిశ్రమ సీఐటీయూ నాయకులు బి. రవి, టి. నర్సింహాగౌడ్, హుస్సేన్, గోపాల్‌రెడ్డి తదితర కార్మికులు పాల్గొన్నారు.



కార్మికులకు సీఐటీయూ కరపత్రాలను అందజేస్తున్న సీఐటీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజయ్య



చెన్నాయిపల్లిలో ఎండుతున్న వరి పంట

## చెరువు నీటిని పంటలకు వదలాలి

**చిన్నశంకరంపేట, మార్చి 29, ప్రభాతవార్త:** నీళ్ల లేక వరి పంటలు ఎండిపోతున్నాయని మండల పరిధి చెన్నాయిపల్లి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల నల్ల చెరువులోని నీటిని వదిలి పంటలకు అందించాలని అధికారులకు మొర పెట్టుకున్నా ఎవరూ స్పందించడం లేదని గ్రామ రైతులు తెలిపారు. శాలిపేట, చెన్నాయిపల్లి నల్లచెరువు ఉండగా అందులోని నీటిని శాలిపేట గ్రామానికి చెందిన రైతులు అధికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వారి పొలాలకు నీరు తరలించుకుపోతున్నారని చెన్నాయిపల్లి రైతులు ఆరోపిస్తున్నారు. వరి చెతికందే దశలో ఉందని, నీరు లేకపోవడంతో పంట పొలాలు ఎండిపోతున్నాయని, తహసీల్దార్, నీటిపారుదల శాఖ అధికారులకు నీళ్ల వదలాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినప్పటికి ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. జిల్లా కలెక్టర్ ఈ సమస్యను చూసి వరి పంటలకు నీళ్ల వదిలేలా చర్యలు తిసుకోవాలని చెన్నాయిపల్లి రైతులు కోరుతున్నారు.

## కాంగ్రెస్‌తోనే బిసిల అభ్యున్నతి సాధ్యం

### చంద్రం క్రిష్ణాగౌడ్

**కౌడిపల్లి, మార్చి 29, ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్నికల్లో మెదక్ ఎంపి స్థానం నుండి కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుముదిరాజ్‌ని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ఆ పార్టీ నేత చంద్రం క్రిష్ణాగౌడు ధీమ వ్యక్తం చేశారు. శుక్రవారం కౌడిపల్లిలో ఆయన మాట్లాడుతూ, ఎఐసిసి నాయకులు రాహుల్ గాంధీ నాయకత్వంలో సిఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నేడు జరిగే లోక్‌సభ ఎన్నికల్లో బిసి, బడుగు, బలహీన వర్గాల అభ్యర్థులకు సీట్లు ఖరారు చేయడం జరిగిందన్నారు. మెదక్ ఎంపి స్థానంకు బిసి ముద్దుబిడ్డ నీలం మధు ముదిరాజ్‌కు సీట్ ఖరారు చేయడం హర్షణీయమని ఆయన తెలిపారు. మెదక్ ఎంపిగా ఎవరూ ఊహించని విధంగా భారీ మెజార్టీతో నీలం మధును గెలిపించుకోవడాని బిసిలు, యువత ఉత్సహంగా ఉన్నారని ఆయన చెప్పారు. గతంలో పాలించిన కేసిఆర్ గడిల పాలనకు ఎంపి ఎన్నికల్లోతో పాతరపెట్టడం ఖాయమని ఆయన జోశ్యం చేప్పారు.

## నీలం మధుని గెలిపించుకుంటాం

**దుబ్బాక, మార్చి 29, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధుని గెలిపించుకుంటామని ఆ పార్టీ నాయకుడు మంతూరి బాబుముదిరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా మంతూరి బాబు మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ అభ్యర్థిగా బిసి బిడ్డైన నీలం మధు ముదిరాజ్‌ని కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించి నందుకు కృతజ్ఞతలు తెలిపారు. నీలం మధు గెలుపుకై దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో పనిచేస్తామన్నారు. నీలం మధు గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేదమన్నారు.

## నీలం మధుకు కాంగ్రెస్ నాయకుల సత్కారం



నీలం మధును సత్కరిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

**సిద్దిపేట రూరల్, మార్చి 29, ప్రభాతవార్త:** మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థిగా నీలం మధును ప్రకటించడంతో సిద్దిపేటకు చెందిన అ పార్టీ నాయకులు శుక్రవారం హైదారాబాద్‌లో అయనను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. మెదక్ పార్లమెంటు స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధును గెలిపించుకోవడానికి ప్రతి ఒక్కరం సైనికుల్లా పని చేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎఎంసి చైర్మన్, టిపిసిసి చేనేత విభాగం చైర్మన్ గూడూరి శ్రీనివాస్(ఎస్టీడి), మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నరకుల్ల శివప్ప, వంగరి నాగరాజు, తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న బహుముఖ ప్రజ్ఞాశాలి లక్ష్మిలాహిరి

**వర్గల్, మార్చి 29 (ప్రభాతవార్త):** ప్రతి విద్యార్థి జీవితంలో విజయం సాధించాలంటే ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలని, ఏ విషయాన్ని అయినా సానుకూలంగా ఆలోచించాలని బహుముఖ ప్రజ్ఞాశాలి లక్ష్మి లాహిరి అన్నారు. బాగ్‌లెస్‌డే కార్యక్రమంలో భాగంగా వర్గల్ మండలంలోని జవహర్ నవోదయ విద్యాలయలో ప్రిన్సిపాల్ డి.రాజేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థిని, విద్యార్థులకు డ్యాన్స్, గిటార్ ప్రాక్టీస్‌తో పాటు మధ్యాహ్నం 3 గంటల నుండి 4.30 గంటల వరకు మోటివేషన్ స్పీచ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హైద్రాబాద్ నుంచి విచ్చేసిన లక్ష్మి లాహిరి మాట్లాడుతూ జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని విజయం సాధించిన కొంత మంది గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులు సానుకూల ఆలోచనలతో విద్యనభ్యసిస్తే జీవితంలో ఏ లక్ష్యాన్ని అయినా సులభంగా సాధించవచ్చని తెలిపారు.నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ రాజేందర్ మాట్లాడుతూ విద్యార్థులకు మంచి మోటివేషన్ స్పీచ్ ఇచ్చిన లక్ష్మిలాహిరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గిరిజనుల అభివృద్ధికి కృషిచేసేవారికే మద్దతు

### -గిరిజన సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు సూర్యం చౌహాన్

**శివ్వంపేట, మార్చి29 ప్రభాతవార్త:** త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ పార్లమెంట్ స్థానం నుండి ఏ పార్టీ అభ్యర్థి అయినా గిరిజన సంక్షేమం కోసం కృషిచేసేవారినే గెలిపించుకుందామని నర్సాపూర్ నియోజకవర్గ గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షులు సూర్యంచౌహాన్ శుక్రవారం శివ్వంపేటలో మాట్లాడుతూ పిలుపునిచ్చారు.నర్సాపూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో గిరజనులకు సంబంధించి 42 వేల పైచిలుకు ఓట్లు ఉన్నాయని, అందరం కలిసి ఏకమై ఒకే నిర్ణయంపై ఎంపీ అభ్యర్థిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాంతంలో ఇంకా గిరిజనులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారని, ఈ విషయం అన్ని రాజకీయ పార్టీలకు తెలిసిందే అన్నారు. త్వరలో అన్ని మండలాలకు చెందిన గిరిజన బంజారాలు అందరూ నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఏ ఎంపీ అభ్యర్థి గిరిజనులను గౌరవిస్తారో వారికేఓట్లువేసి గెలిపించుకుందామని సూర్యంచౌహాన్ స్పష్టం చేశారు. రాజకీయాలు ఏర్పడిన నాటి నుండి ఇప్పటి వరకు ఏ పదవిలో కూడా గిరిజనులకు సముచిత స్థానం లభించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అన్న విషయాలను గిరిజనులు గమనించి ఏకతాటిపై ఉండి తమ సంక్షేమానికి పాటుపడేవారికే మద్ధతు పలుకుదామని సూర్యం చౌహాన్ విజ్ఞప్తి చేశారు.